www.quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 154 | శనివారం, ఫిబ్రవరి 24 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

### గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు నిలువెత్తు బంగారం సమర్పణ



**ములుగు,క్విక్ టుడే :** మేడారం సమక్క - సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు. దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం' అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది.

## యువతను మద్యానికి బానిసలంటారా ?

### రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రధాని మోడీ



**వారణాసి,క్విక్ టుడే :** వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. 'వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు. వారణాసి యువతపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. 'ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువరాజు(రాహుల్ గాంధీ) యూపీ యువతను మద్యం బానిసలు అన్నారు. ఇదేం భాష. ఇండియా కూటమి యూపీ యువతను అవమానించిన తీరును ఎవరూ మర్చిపోరు. వారసత్వంగా వచ్చి ఆ వ్యక్తి(రాహుల్ గాంధీ) దేశంలోని సామాన్య ప్రజలకు ప్రమాదకారి. తెలివిలేనివారు మాత్రమే నా వారణాసి యువతను మద్యం బానిసలు అని పిలుస్తారు.

## ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

- 13 వరకు కొనసాగనున్న అధికారుల పర్యటన
- ఆ తరవాతే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఛాన్స్

**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లలో కేంద్ర ఎన్నికల సంఘం బిజీగా ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తు న్నారు. ఆయా చోట్ల ఎన్నికలు నిర్వహిం చేందుకు పరిస్థితులను అంచనా వేస్తున్నారు. తగువిధ ంగగా సూచనలు చేస్తు న్నారు. పలు వురు అధికారులను బదిలీ చయిస్తున్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో అధికారులు పర్యటిస్తున్నారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ , జమ్ము కశ్మీర్‌లో పర్యటిస్తారు. అన్ని రాష్ట్రాల్లో అధికారుల పర్యటన మార్చి 13వ తేదీ లోపు ముగియనుంది. 13వ తేదీ తర్వాత ఏ క్షణమైన లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రాల్లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మోహరింపు, సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేశారు.






## ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

### కేసులో నిందితురాలిగా ఎమ్మెల్సీ కవిత - 26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు

**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి.

మిగతా 3లో...

## లాస్యనందితకు సిఎం రేవంత్ నివాళి

### భైతికకాయం వద్ద పుష్పాంజలి - అధికార లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు

**హైదరాబాద్,క్విక్ టుడే :** ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. లాస్య నందిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎంతో పాటుగా మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లాస్య నందిత భౌతికకాయానికి నివాళులర్పించారు. యువ ఎమ్మెల్యే ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఏడాదిలోపే సాయన్న, ఆమె కుమార్తె మరణించడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. శుక్రవారం తెల్లవారు జామున కారు ప్రమాదంలో లాస్య నందిత మృతి చెందిన విషయం తెలిసిందే. తలకు బలమైన గాయం, ఇంటర్నల్ బ్లీడింగ్ వల్లే లాస్య నందిత చనిపోయినట్టు పోస్టుమార్టం చేసిన వైద్యులు తెలిపారు. తరవాత లాస్యనందిత అంతిమయాత్ర ప్రారంభం కాగా బీఆర్ఎస్ నాయకులు భారీగా చేరుకున్నారు. మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. లాస్య నందిత పార్థివదేహానికి నివాళులర్పించారు.

## మేడారం జాతరపై కేంద్రం వివక్ష

- కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి - అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే
- ఉత్తర,దక్షిణ రాష్ట్రాల మధ్య వివక్ష సరికాదు - మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి
- అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు - 27న కాంగ్రెస్ నేత ప్రియాంక చేతులమీదుగా రెండు గ్యారెంటీలు
- మాది ప్రజాప్రభుత్వం..ప్రజల సమస్యలే ఎజండాగా ముందుకు - మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవంత్


**ములుగు,క్విక్ టుడే :**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండింటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క- సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడించారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం

మిగతా 3లో...



## ఘోర రోడ్డు ప్రమాదం

- ఓఆర్ఆర్‌పై రెయిలింగ్‌ను ఢీకొన్న కారు
- యువ ఎమ్మెల్యే లాస్యనందిత మృత్యువాత
- వరుస ప్రమాదాలను తట్టుకున్నా వెంటాడిన మృత్యువు
- సీఎం రేవంత్, మాజీ సిఎంకెసిఆర్ తదితరుల తీవ్ర దిగ్భ్రాంతి






**హైదరాబాద్,క్విక్ టుడే :**మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓయువ మహిళానేత ప్రమాదంలో దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలను ఎదుర్కొంటూ వచ్చిన ఆమెను మృత్యువు జయిస్తూ వచ్చారు. చివరకు మృత్యువే జయించింది. కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కన్నుమూశారు. ఎన్నో ఆశలతో తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆమెను మృత్యువు నిలనీ యలేదు. నీవెంటే నేను అం టూ వెంటాడి చంపింది. చివరకు ఏడాదిలోపే తండ్రి దగ్గరకు లాస్య నందిత చేరుకున్నారు. ఇక వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టి ంది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఎమ్మెల్యే భౌతిక కాయాన్ని పటాన్‌చెరు ఆస్పత్రికి తరలించారు. ఇటీవల ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే. నల్గొండలో భారాస బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. గత ఏడాది డిసెంబర్‌లో సికింద్రాబాద్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లిన లాస్య లిఫ్టులో ఇరుక్కుపోయిన సంగతి తెలిపిందే. ఓవర్‌లోడ్ కారణంగా లిఫ్ట్ కిందకి పడిపోవడంతో అందులో

మిగతా 3లో...

## మినీ సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న గుండాల ఎంపీడీవో ఏ దేవిక



**గుండాల, క్విక్ టుడే :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతరలో గుండాల మండల ఎంపీడీవో ఏ దేవిక అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తుల కోసం పారిశుధ్య నిబంధనలు పాటించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. సమ్మక్క పూజారి వట్టిపల్లి రేణుక బిక్షపతి ఎంపీడీవో కి సన్మానం చేసి సమ్మక్క సారలమ్మ బంగారాన్ని ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ ఏలూరు నర్సిరెడ్డి, పెగ్గెపురం శ్రీను, వివిధ గ్రామాల సెక్రటరీలు, దోమల రాజు, ఎండి నూరుద్దీన్, మండల సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గాలో గుత్తా అమిత్ ప్రార్థనలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే ) :**
దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం పి.కె.మల్లేపల్లిలోని సయ్యద్ హజ్రత్ ఉర్సు ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు. దర్గాలో ప్రత్యేక పార్థనలు చేశారు. చాదర్ కప్పి మొక్కులు చెల్లించుకున్నారు. సయ్యద్ హజ్రత్ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని గుత్తా అమిత్ అన్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు గుత్తా అమిత్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. పార్లమెంటు ఎన్నికల్లో టికెట్ రావాలని, విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సయ్యద్, యూసుఫ్, కుర్మేడ్ ఎంపీటీసీ శ్వేతా శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నల్లగొండ పార్లమెంటు పరిధిలో అట్టహాసంగా ముగిసిన క్రికెట్ పోటీలు

### వరల్డ్ హిందూ లైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 23 (క్విక్ టుడే)** : నల్లగొండ పట్టణంలో అట్టహాసంగా క్రికెట్ పోటీలు ముగిసాయి. ఫైనల్ మ్యాచ్లో వేణు లెవెన్ టీమ్, కింగ్స్ లేవన్ టీంలు పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్ లో వేణు లెవెన్ టీమ్ గెలిచింది. నరప్ టీం కింగ్స్ లెవెన్ టీంగా నిలిచింది. మేకల అభినవ స్టేడియంలో ఖేలో తెలంగాణ వరల్డ్ హిందూ లైన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వరల్డ్ హిందూ లైన్స్ వ్యవస్థాపకులు, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా నెంబర్



పెరిక సురేష్, బిజెపి రాష్ట్ర కో కన్వీనర్ మన్మధ రెడ్డి, పలువురు సీనియర్ బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మాట్లాడుతూ కెలో ఇండియా, కెల్లో తెలంగాణ జితో నల్గొండ నల్గొండ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్లో గెలిచిన టీంకి శుభాకాంక్షలు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. నల్గొండ పార్లమెంట్ యువత కోసం 38 మండలాలు నుంచి 16 క్రికెట్ టీం లో ఈ పోటీల్లో పాల్గొన్నాయి అని అన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం యువతకి చదువుతోపాటు క్రీడల్లో కూడా పోటీ తత్వం పెంచాలని లక్ష్యంతోని మా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు, వారి సూచనలపై శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. క్రికెట్ తో పాటు ఇతర ఆటలు ప్రోత్సాహానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఎంపీ రాజ్యసభ మెంబర్ పార్లమెంటరీ బోర్డు మెంబర్ డాక్టర్ కి లక్ష్మణ్ కూడా ప్రోత్సహికరం ఇచ్చారని అన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై బూర్గంపాడు తాహసీల్దార్ సీరియస్

### అక్రమ ఇసుక స్టాక్ పాయింట్లను సీజ్ చేస్తామని హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :**

బూర్గంపాడు మండలంలో అర్ధరాత్రులు ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నది ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణాపై తహసీల్దార్ సీరియస్ అయ్యారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకొని బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలో గోదావరి నది నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్, లారీ, టిప్పర్ల ద్వారా పగలు రాత్రి అక్రమ ఇసుక రవాణా కొనసాగించినట్లు సమాచారం అందిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా కొనసాగించే వారికి హెచ్చరిక జారీ చేసిన తాసిల్దార్ ముజాహిద్ ఈరోజు నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా కొనసాగించి గుట్టలు గుట్టలుగా ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకున్నా వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎవరి దృష్టికైనా అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నట్లు గాని ఖాళీ స్థలాలలో గుట్టలు గుట్టలుగా ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు గాని సమాచారం తెలిస్తే సమాచారాన్ని అందజేయాలని కోరారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయనున్న వాట్సాప్



గ్రూపులో సమాచారం అందించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ స్థలం యజమానిపై వెంటనే చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇసుకను కూడా సీజ్ చేయనున్నట్లు తెలిపారు. మండలంలో గవర్నమెంట్ పరంగా సైడ్ డ్రైనేజీలు రోడ్లు గవర్నమెంట్ కు కట్టడాలు నిర్మిస్తున్నట్లయితే సీజ్ చేసిన ఇసుకను గవర్నమెంట్ రేటు ప్రకారం వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇకపై అధికారుల మాటలను లెక్కచేయకుండా అక్రమ ఇసుక కొనసాగించినట్లయితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తాసిల్దార్ ముజాహిద్ హెచ్చరిక చేశారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

**గుండాల, క్విక్ టుడే :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలకేంద్రం లో భూ సమస్యకు పరిష్కారం లభించలేదని నిరసిస్తూ శుక్రవారం గుండాల మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట మహిళా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేసింది. దీన్ని గమనించిన ఎమ్మార్వో ఆమెను అడ్డుకున్నారు. ఈ ఘటన సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గుండాల మండలం కొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కడబోయిన సమ్మక్కకు సంబంధించిన భూమి సర్వే నెం. 199ఆ/1 విస్తీర్ణం 4.08 గుంటల భూమి ఇతరులకు అమ్ముతుండగా సోమక్క చెల్లి కోడలు సంగి సుమలతకు ఆ భూమిలో నాకు వాటా వస్తది. ఇతరులకు ఎలా అమ్ముతారని గతంలో ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాను కడబోయిన సమ్మక్కకు సుమలతకు తెలవకుండా ఇతరులకు సేల్ డిడి ఎలా చేస్తారు అని నిలదీశారు. తమకు న్యాయం చేయాలని తాసిల్దారుని కోరడం జరిగింది. తాసిల్దార్ వివరణ ప్రకారం.. పూర్వం నుండి వస్తున్న ఈ భూమి తన చెల్లి కొడుకు తాగుబోతు కొడతాడని ఈరోజు ఇతరులకు అమ్మడానికి వచ్చిందని తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేస్తామని తాసిల్దారు ఈ రిజిస్ట్రేషన్ ని నిలిపివేయడం జరిగింది.



## తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే) :**

హైదరాబాద్ రవీంద్ర భారతి మినీ ఆడిటోరియంలో ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా టీజీ సీజీటీఏ డైరీ, తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యాభివృద్ధి కోసం తలపెట్టిన అడ్మిషన్స్ క్యాంపెనింగ్ పోస్టర్ విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు డాక్టర్ %చీ%.గోపి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఏడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ కళాశాలలో విద్య అభ్యసించే వారి సంఖ్య రాష్ట్రవ్యాప్తంగా 70000 కలదు. కానీ ఈ అడ్మిషన్ క్యాంపెనింగ్ ప్రక్రియలో భాగంగా ఈ సంవత్సరానికి ప్రభుత్వ కళాశాలలో చేరే విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య 1,50,000 కు చేరుకుంది. ఇందుకు ప్రధాన కారణం తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ అసోసియేషన్ రూపొందించిన అడ్మిషన్ క్యాంపెనింగ్ వల్ల మాత్రమే సాధ్య పడింది. ఇప్పుడు ప్రైవేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించి విద్యార్థిని విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రొఫెసర్ శ్రీ కోదండరాం



చేతుల మీదుగా అడ్మిషన్ క్యాంపెనింగ్ పోస్టర్, సంఘం యొక్క డైరీ ని ఆవిష్కరించారు . ఈ యొక్క డైరీలో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులకు సంబంధించిన అన్ని రకాల జీవోలు, అధికారుల నెంబర్లు, ముఖ్యమైన సమాచారం పొందుపరచబడింది. ప్రతి ఒక్క ప్రభుత్వ కళాశాల అధ్యాపకునికి ఈ డైరీ ఎంతగానో ఉపయోగపడుతుందని సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే సురేందర్ రెడ్డి తెలిపారు సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను జాయిన్ చేసుకునే ప్రక్రియ బాధ్యత ప్రతి ఒక్క అధ్యాపకుడి భుజస్కందాలపై ఉందని అన్నా రు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ సలహాదారు డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యను బోధిస్తూనే డ్రాప్ అవుట్స్ పైన ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జే చిన్న, లేడీస్ సెక్రటరీ పావని , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుంకరి రాజారామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐ.పావని, ఎల్ మహేష్, డాక్టర్ తిరుపతయ్య, రవీందర్ గౌడ్ వివిధ యూనివర్సిటీ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్ష , సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు బాలికలు తైక్వాండో నేర్చుకోవాలి

### గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే)** : నల్లగొండ పట్టణంలో 'ది తైక్వాండో అసోషియేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొన్నారు. తైక్వాండోలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బెల్ట్, మెమొంటోలు అందజేశారు. ఆత్మ రక్షణకు బాలికలు, మహిళలు తైక్వాండో నేర్చుకోవాలని గుత్తా అమిత్ అన్నారు. చిన్నారులు చదువుతో



పాటుగా ఆటల్లోనూ రాణించాలని సూచించారు. తైక్వాండోలో జాతీయ స్థాయిలో పథకాలు సాధించి నల్గొండ జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఫ్రీగా తైక్వాండో కోచింగ్ ఇస్తున్న ట్రైనర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్ ఆఫీసర్ మక్బూల్ అహ్మద్, నల్గొండ బీసీ బాలికల గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కత్తుల శంకర్ , బీఆర్ఎస్ నాయకులు యమా దయాకర్, తైక్వాండో చీఫ్ ఎగ్జామినర్ యూనూస్ కమల్, ఆర్గనైజర్, తైక్వాండో కోచ్ ప్రణీత్ పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## అధిష్టానంపై నమ్మకంతో
# పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్నా..
### - బీజేపి నాయకులు తుక్కాని మన్మధ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని, అధిష్టానంపై పూర్తి నమ్మకంతో నల్లగొండ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్నానని బీజేపీ నాయకులు తుక్కాని మన్మధ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో రామా హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రజలందరూ మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆయుష్మాన్ భారత్ పథకంలో ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచిన ఘనత నరేంద్ర మోడీ దని తెలిపారు.




**సబ్కా సాత్ ,సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్..**

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని అన్నారు. ఐదు వందల సంవత్సరాల హిందువుల కల అయోధ్యలో రామ మందిర నిర్మాణం, బాల రాముని ప్రాణప్రతిష్ట నరేంద్ర మోడీ ప్రభుత్వంలో జరగడం గొప్ప విశేషమని , నరేంద్ర మోడీ కారణజన్ముడు అని, దైవ స్వరూపుడు అని నరేంద్ర మోడీ ని మన్మధ రెడ్డి కొనియాడారు. నల్లగొండ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న మన్మధ రెడ్డి విద్యారంగంలో అనేకమంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందించిన ఘనత మన్మధ రెడ్డి ది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధిష్టానం నా మీద నమ్మకంతో నాకు ఒక అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజారిటీతో గెలుస్తామని అన్నారు. విలేకరుల సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బూర మల్సూర్ గౌడ్, నల్లగొండ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్, ఫణి నాయుడు, రాపర్తి హరిప్రసాద్, పెనుగొండ రవివర్మ సందీప్ గౌడ్, చిలువేరు మనోహర్, జల్లి గణేష్, నారాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకెఎంఎస్ - ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో "బ్లాక్ డే"
## నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే) :** అఖిల భారత రైతు- కూలీ సంఘం ,అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన "బ్లాక్ డే" పిలుపులో భాగంగా నల్ల క్లాత్ పట్టుకుని రాస్తారోకో నిర్వహించారునిర్వహించారు. ఈసందర్భంగా %జూ× (వీ-గా%) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్,అఖిల భారత రైతు- కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, %×ఖీఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు మాట్లాడుతూ...దేశ సంపదను, సహజ వనరులను,ఆస్తులను ఆదానీ, అంబానీ లకు దోచిపెడుతున్న బీజేపీ మోడీ ప్రభుత్వం, ఆరుకాలం రెక్కలను ముక్కలు చేసి కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేదా అని ప్రశ్నించారు. జై జవాన్, జై కిసాన్ నినాదాలు ఉత్త ముచ్చటేనా అని ఎద్దేవా చేశారు. రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతు వెన్నులో తూటాలు దించిన హతక మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు. రైతులపై కాల్పులకు ఆదేశాలిచ్చిన హర్యానా ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి,సీఎం, హెూం మినిస్టర్ లపై హత్యానేరం కేసు నమోదు చేయాలని, విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. 25 ఏండ్ల యువ రైతు శుభకరన్ సింగ్ మృతికి కేంద్ర ప్రభుత్వ బాధ్యత వహించాలని, దేశ ప్రజలకు మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై చర్చించడానికి ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో అన్నదాతలు అలాంటిస్తుంటే మోడీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయం అన్నారు.వెంటనే రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేయాలని, రైతు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని, కార్మిక కొత్త చట్టాలను ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే రైతు ఆగ్రహ జ్వాలలకు బీజేపీ ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు. ఈ బ్లాక్ డే కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుంచం వెంకన్న, ఉపాధ్యక్షుడు కత్తుల చంద్రశేఖర్,అక్కినపల్లి అంజి,బొమ్మపాల అశోక్,లింగంపల్లి యాదయ్య, మాగి క్రాంతి కుమార్,స్వామి, ముత్తు,రాము,అశోక్, నాగరాజు,బోగరాజు రమేష్,బేజికంటే శంకర్,బాలాజీ నాయక్,బొమ్మిడి నగేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై బిజెపి ప్రభుత్వ
# ధమనకాండ నశించాలి
### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే) :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులపై కొనసాగిస్తున్న దమనకాండను ఆపు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద రైతు కార్మిక సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బ్లాక్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులు సంవత్సరకాలం చేసిన ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామనీ మద్దతు ధర చట్టం చేస్తామని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని రాతపూర్వక హామీని ఇచ్చి అమలు చేయకుండా ఉండడంతో ప్రస్తుతము హర్యానా పంజాబ్ చండీగఢ్ రాష్ట్రాలలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం తమ బలగాలతో భాష్పవాయువులు వాటర్ కెనాన్లు రబ్బరు బులెట్లు ముళ్లకంచలు వేసి అనేక నిర్బంధాలకు గురిచేయడం సరికాదని ఈ బుల్లెట్ల వర్షంలో శుభకరన్ సింగ్ అనే యువరైతు చనిపోయారని ఈ చావుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఆదుకునీ గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్న రైతులపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలను చేస్తున్నదని వెంటనే నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భిక్షం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు సలువోజు సైదాచారి, గడ్డం రాములు, కళ్లెం బుచ్చిరెడ్డి, మల్లేపల్లి రాంబాబు, వడ్డే రవి, చెరుపల్లి శివమ్మ, పాలకూరి ఆండాలు,పోలే వెంకన్న, ఎల్లయ్య, రమేష్, ఈర్ల మారయ్య సల్లోజు విష్ణుమూర్తి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

### 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమ నిల్వ చేసిన నిందితుడు అరెస్ట్
## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే
# కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే) :** ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందన దీప్తి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో దాడులు చేపట్టారు. నార్కట్ పల్లి పరిధిలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ఎదురుగా దోసపాటి వేణు తండ్రి నర్సయ్య నార్కట్ పల్లి కి చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 43 బస్తాల్లో 20 కింటాళ్ల పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు . ఈ సందర్భంగా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలైన గంజా, జూదం బెట్టింగ్, అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు.
అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని అన్నారు.



# రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలి
## నల్లజెండాలతో పట్టణంలో నిరసన

**నల్లగొండ జిల్లా జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (క్విక్ టుడే) :** కనీస మద్దతు ధర చట్టం కోసం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం జరిపిన కాల్పుల దాడిలో మృతి చెందిన యువరైతు శుభ కరణ్ సింగ్ మరణానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బ్లాక్ డే సందర్భంగా సిఐటియు నల్లగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బజార్ హమాలి ఆఫీస్ దగ్గర రైతులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిపూర్ణాచారి మాట్లాడుతూ పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు రైతుల సమస్యలను పరిష్కరించలేని బిజెపి ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్య అని ధ్వజమెత్తారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్ హర్యానా సరిహద్దు కి నవ్వురి వద్ద రైతాంగం పై పోలీసు యంత్రాంగం జరిపిన పాశవిక దాడులలో మరణించిన శుభకరం సింగ్ కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. పోలీసుల కాల్పుల్లో మరణించిన శుభకరంసింగ్ కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సహాయం అందించి పోలీసుల కాల్పుల్లో క్షతగాత్రులైన రైతు కుటుంబాలకు రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని తెలిపారు. రైతాంగానికి మద్దతుగా కార్మిక వర్గం కార్మిక కర్షక మైత్రితో కేంద్ర ప్రభుత్వం రైతులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ బ్లాక్ డేగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీసం మద్దతు ధర చట్టం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి, హమాలి యూనియన్ అధ్యక్షులు అవురేశి మారయ్య, కాడింగు రవి, వీరబాబు, నాగరాజు, సతీష్, వెంకన్న, మహేష్, నరసింహ, లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

# మేడారం జాతరపై

జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మ క్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాము ఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్ర ం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శు క్రవారం నాడు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోక పోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకు న్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యే క అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమా లన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభి ంచాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మం జూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల కోట్లు విడుదల చేసింది.



# ఘోర రోడ్డు

చిక్కుకుపోయారు. ఇలా వరుస ప్రమాదాలు వెన్నాడినా బతికిబయటపడ్డారు. చివరకు జరిగిన ప్రమాదంలో ప్రాణాలు దక్కించుకోలేక పోయారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. గతేడాది ఫిబ్రవరి 19న సాయన్న మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కూతురు మృతి చెందడం.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 1987లో హైదరాబాద్లో జన్మించిన లాస్య నందిత.. కంప్యూటర్ సైన్స్లో బీటెక్ పూర్తి చేశారు. 2015లో రాజకీయాల్లోకి వచ్చారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే.

# టెంపుల్ ట్యాక్స్ రగడ

# : కాషాయ పార్టీపై కర్నాటక సీఎం ఫైర్



**హైదరాబాద్ :** హిందూ ప్రార్ధనా సంస్థలు, దేవాదాయ, ధర్మాదాయ బిల్లుకు కర్నాటక ప్రభుత్వం చేపట్టిన సవరణలపై ప్రజలను బీజేపీ తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తోందని సీఎం సిద్ధరామయ్య విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మతపరంగా విభజించేందుకే బీజేపీ దుష్ప్రచారం సాగిస్తోందని సీఎం దుయ్యబట్టారు. రూ. కోటి ఆదాయం దాటిన దేవాలయాల నుంచి పది శాతం పన్ను, రూ. 10 లక్షల నుంచి రూ 1 కోటి మధ్య ఆదాయం కలిగిన ఆలయాల నుంచి 5 శాతం పన్ను వసూలుకు ఈ బిల్లు ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తుంది.1997లో ఈ చట్టం తీసుకువచ్చినప్పటి నుంచి ఉమ్మడి నిధి ఏర్పాటుకు అవకాశం ఉందని గుర్తుచేశారు. ఉమ్మడి నిధికి సమకూరే నిధులను పెంచేందుకు మాత్రమే తాజా సవరణ చేపట్టారని సీఎం వరుస ట్వీట్లలో పేర్కొన్నారు. దేశ యువత తమ ఉద్యోగాలను విడిచిపెట్టి బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే ఊహాజనిత యుద్ధంలో పోరాడాలని ఆ పార్టీ కోరుకుంటోందని సిద్ధరామయ్య ఆరోపించారు. కాగా, ఖజానాను నింపుకునేందుకు కర్నాటక ప్రభుత్వం ఆలయాల రాబడిపై కన్నేసిందని కాషాయ పార్టీ విమర్శలు గుప్పించింది.రాష్ట్ర ప్రభుత్వం హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ (సవరణ) బిల్లును సభ ఆమోదం పొందిన క్రమంలో బీజేపీ సిద్ధరామయ్య సర్కార్ లక్ష్యంగా విరుచుకుపడింది. ఖాళీ ఖజానాను ఆలయ నిధులతో పూడ్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందని దుయ్యబట్టింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యను మంత్రి రామలింగారెడ్డి సమర్ధించారు. రూ. 10 లక్షల ఆదాయం దాటిన ఆలయాల నుంచి నిధుల వసూలు సబబేనని అన్నారు. భక్తుల భద్రత, సౌకర్యాల మెరుగుకోసం ఆలయాల ఆదాయం నుంచి కొంత మొత్తం ధార్మిక పరిషత్‌కు కేటాయించడం 2003 నుంచి జరుగుతున్నదేనని మంత్రి వివరించారు.

# నావల్నీ కుటుంబాన్ని పరామర్శించిన

# అమెరికా అధ్యక్షుడు జో బైడెన్



**రష్యా :**రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ సైబీరియన్ పీనల్ కాలనీ జైలులో కొన్ని రోజుల క్రితం అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన కుటుంబాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరామర్శించారు. కాలిఫోర్నియాలోని ఓ హెూటల్‌లో నావల్నీ భార్య యులియా, కుమార్తె దాశాని బైడెన్ కలిశారు . ఈ సందర్భంగా వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నావల్నీ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు.కాగా, సైబీరియన్ పీనల్ కాలనీలో ఉన్న నావల్నీ.. గత శుక్రవారం మరణించినట్లు అధికారులు చెప్పారు. జైలులో వాకింగ్‌కు వెళ్లిన నావల్నీ కింద కూలిపడ్డారు. ఆ తర్వాత ఆయన మళ్లీ లేవలేదట. నావల్నీ మరణవార్త విన్న తర్వాత ..

ఆ జైలుకు ఆయన తల్లి, లాయర్ వెళ్లారు. కానీ ఇప్పటి వరకు నావల్నీ మృతదేహాన్ని చూపించేందుకు జైలు మార్చురీ అధికారులు నిరాకరించారు.అయితే, నావల్నీ మృతదేహాన్ని దాచిపెట్టారని ఆయన భార్య ఆరోపిస్తున్నారు. తన భర్తను అధ్యక్షుడు పుతిన్ హత్య చేశారని యులియా ఆరోపిస్తున్నారు. ఫ్రీ రష్యా ఉద్యమంపై ఆమె ఓ వీడియోను రిలీజ్‌చేశారు. నరాలను దెబ్బతీసే నోవిచోక్ అనే విషపూరిత ఏజెంట్‌ను తన భర్తపై ప్రయోగించారని, శరీరం నుంచి ఆ విషం వెళ్లే వరకు నావల్నీ పార్థీవదేహాన్ని అప్పగించబోరని యులియా ఆరోపించారు.

# భారత్ మార్కెట్లోకి ఎకోఫైబర్ లెదర్

# స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ..

## ఇవీ స్పెషిఫికేషన్స్..!



**న్యూఢిల్లీ:**ప్రముఖ చైనా టెక్ కంపెనీ వివో భారత్ మార్కెట్లో తన వివో వై200ఈ 5జీ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించింది. బ్యాక్ ప్యానెల్‌పై ఎకోఫైబర్ లెదర్ ఫినిష్ విత్ యాంటీ స్టెయిన్ కోటింగ్ తో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. ఐపీ5ఎక్స్ డస్ట్ రెసిస్టెన్స్, ఐపీఎక్స్4 వాటర్ రెసిస్టెన్స్ రేటింగ్ తో వస్తున్న ఈ ఫోన్ స్టెయిన్, స్క్రాచ్, డెయిలీ యూవీ ఏజింగ్, వేర్ రెసిస్టెన్స్, డెయిలీ స్వీట్ కొరోషన్ రెసిస్టెన్స్ కెపాసిటీ కలిగి ఉంటుంది. వివో వై200 5జీ అప్‌డేటెడ్ వర్షన్‌గా వివో వై200ఈ 5జీ ఫోన్ వస్తున్నది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 1 ఎస్వోసీ చిప్ సెట్ తో గత అక్టోబర్‌లో వివో వై200 5జీ ఫోన్ ఆవిష్కరించారు. ఇప్పుడు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ చిప్ సెట్ తో వస్తోంది వివో వై200ఈ 5జీ. దీని ధర రూ.19,999 నుంచి ప్రారంభం అవుతుంది. వివో వై200ఈ 5జీ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 128 స్టోరేజీ వేరియంట్ రూ.20,999లకు అందుబాటులో ఉంటుంది. బ్లాక్ డైమండ్, సాఫ్రాన్ ఆరెంజ్ రంగుల్లో లభిస్తుంది. వివో ఇండియా, ఈ-కామర్స్ వెబ్ సైట్, ఆఫ్ లైన్ స్టోర్లలో ప్రీ ఆర్డర్ బుక్ చేసుకోవచ్చు. ఈ నెల 27 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో వై200ఈ 5జీ ఫోన్ 6.67 అంగుళాల అల్ట్రా విజన్ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఫుల్ హెచ్ డీ ం రిజొల్యూషన్, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 394 పీపీఐ పిక్సెల్ డెన్సిటీ, 1200 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, ఇన్ స్క్రీన్ ఫింగర్ ప్రింట్ స్కానర్, ద్యుయల్ స్పీకర్లు కలిగి ఉంటుంది.ఎల్‌ఈడీ ఫ్లాష్ లైట్‌తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ తో వస్తున్నదీ వివో వై200ఈ 5జీ ఫోన్. 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా, 2-మెగా పిక్సెల్ బొకెహ్ లెన్స్ అండ్ ఫ్లికర్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెల్ఫీలూ, వీడియోకాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ -14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 6జీబీ ర్యామ్ విత్ గల వేరియంట్ ఫోన్ లో వర్చువల్ గా మరో 8 జీబీ ర్యామ్ లభిస్తుంది. 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ లో మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు. 44 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు

# రూ.3 లక్షల విలువైన విస్తరాకుల విరాళం..!



**శ్రీశైలం :** మార్చి ఒకటో తేదీ నుంచి 11 వరకు మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్నప్రసాద వితరణ విభాగానికి చీరాల భ్రమరాంబికా సేవా సమితి వారు శుక్రవారం లక్ష విస్తరాకులు విరాళంగా అందజేశారు. అన్నపూర్ణ భవన్ లో దేవస్థానం ఈఓ డీ పెద్దిరాజుకు ఈ విస్తరాకులను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ విస్తరాకులు సమర్పించామని తెలిపారు. వీటి విలువ రూ.3 లక్షల పై చిలుకు ఉంటుందన్నారు. కొన్నేండ్లుగా వీరు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విస్తరాకులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబికా సేవా సమితి అధ్యక్షురాలు ఎంవీ మహాలక్ష్మి, సేవా సమితి ప్రతినిధులు,

శ్రీశైల దేవస్థానం అన్న ప్ర సాద వితరణ విభాగం సహాయ కార్య నిర్వహణాధికారి ఎం ఫణిధర ప్రసాద్, పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అన్న ప్రసాద విత రణ ఏర్పాట్ల పరిశీలనఒకటో తేదీ నుంచి 11 వరకూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది.

## దేశంలో కరోనా మూడో వేవ్‌కు అవకాశాలు తక్కువే..

## ఐసీఎమ్మార్ నివేదికలో వెల్లడి



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా మూడో వేవ్ రావడానికి అవకాశాలు తక్కువగానే ఉన్నాయని ఐసీఎమ్మార్ తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఒకవేళ మూడో వేవ్ వచ్చినా రెండో వేవ్ అంత తీవ్రంగా ఉండకపోవచ్చని తన నివేదికలో పేర్కొంది. రాబోయే కరోనా వేవ్స్‌ను ఎదుర్కోవడంలో వేగంగా సాగుతున్న వ్యాక్సినేషన్ దోహదపడుతుందని తెలిపింది.ఐసీఎమ్మార్ డైరెక్టర్ జనరల్ బలరాం భార్గవ, వైద్య నిపుణులు సందీప్ మండల్, సమీరన్ పండా, లండన్‌లోని ఇంపీరియల్ కాలేజ్‌కు చెందిన నిమలన్ అరినమిన్‌పతి సంయుక్తంగా రూపొందించిన ఈ అధ్యయన పత్రం ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్‌లో ప్రచురితమైంది. రోగనిరోధక శక్తి క్షీణించడం, రోగనిరోధక శక్తిని ఎదురించేలా వైరస్‌లో మార్పులు రావడం మూడో వేవ్‌కు దారితీసే అవకాశాలు తక్కువేనని నివేదికలో అభిప్రాయపడ్డారు.రెండు సందర్భాల్లోనే మూడో వేవ్ తలెత్తడానికి ఆవకాశం ఉన్నదని ఐసీఎమ్మార్ నివేదిక పేర్కొన్నది. అందులో మొదటి సందర్భం.. కొత్త వేరియంట్‌కు అధిక సంక్రమణ శక్తి ఉండటం, అదే సమయంలో అది రోగనిరోధక శక్తిని తట్టుకుని నిలువగలగడం. రెండో సందర్భం.. సంక్రమణను తగ్గించగలిగే లాక్‌డౌన్‌ను పూర్తిగా ఎత్తివేయడం. ఈ రెండు కారణాలవల్ల ఒకవేళ మూడో వేవ్ వచ్చినప్పటికీ అది రెండో వేవ్ అంత తీవ్రంగా ఉండకపోవచ్చని అధ్యయన పత్రంలో అభిప్రాయపడ్డారు.

## 4,358 సెల్టోస్ కార్లను రీకాల్ చేస్తున్న

## కియా మోటార్స్.. ఎందుకంటే..?!




**న్యూఢిల్లీ:**దక్షిణ కొరియా ఆటో మేజర్ కియా ఇండియా తన సెల్టోస్ ఎస్‌యూవీ కార్లు 4,358 యూనిట్లు రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. సీవీటీ వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. సీవీటీ వర్షన్ 'ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్‌లో ఎర్రర్' ఉన్నట్లు గుర్తించింది. దీన్ని మార్చేందుకు రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. గతేడాది ఫిబ్రవరి 28 నుంచి జూలై 13 మధ్య తయారైన సీవీటీ వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నామని వివరించింది. వీటిని స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నామని, ఉచితంగా ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్' రీప్లేస్ చేస్తామని తెలిపింది.15 హై-సేఫ్టీ ఫీచర్లు, 17 మోస్ట్ ఎవాల్వ్‌డ్ లెవెల్ 2-అడాస్ అటానమస్ ఫీచర్లతోపాటు 32 సేఫ్టీ ఫీచర్లు ఉంటాయి. డ్యుయల్ స్క్రీన్ పనోరమిక్ డిస్ ప్లే విత్ 26.04 సీఎం ఫుల్ డిజిటల్ క్లస్టర్, 26.03 సీఎం హెచ్డీ టచ్ స్క్రీన్ నేవిగేషన్, డ్యుయల్ జోన్ ఫుల్లీ ఆటోమేటిక్ ఎయిర్ కండీషనర్, ఆర్17 43.66 క్రిస్టల్ కట్ అల్లాయ్ వీల్స్ తదితర ఫీచర్లు ఉన్నాయి. డ్యుయల్ పేన్ పనోరమిక్ సన్ రూఫ్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్ ఫీచర్లు జత కలిశాయి.

## విషాదం : కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా..

## 10 మందికి తీవ్ర గాయాలు




**కల్లూరు :** కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో పది మంది కూలీలకు తీవ్ర గాయాలుకాగా.. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన ఖమ్మంజిల్లా కల్లూరు మండలం పెద్దకోరుకొండి రైతు వేదిక సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన 10 మంది కూలీలు ఆటో కిరాయికి మాట్లాడుకుని కల్లూరు మండలంలోని ఓ గ్రామంలో మిరప పంటను ఏరేందుకు వెళ్తున్నారు.ఈ క్రమంలో పెద్దకోరుకొండి సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి ఆటో ప్రమాదవశాత్తు పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పది మంది కూలీలకు తీవ్ర గాయాలు కాగా.. వీరిలో మల్లారపు భద్రమ్మ, చీమకుర్తి కృష్ణమ్మ, బండి పద్మల పరిస్థితి విషమంగా ఉన్నది.ప్రమాద విషయం తెలుసుకున్న ఎస్ఐ షాకీర్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్‌లో కల్లూరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్ రెఫర్ చేశారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఒకదానికొకటి ఢీకొన్న 100కుపైగా వాహనాలు..

## పలువురికి గాయాలు 100



**న్యూఢిల్లీ:**చైనాలో ప్రమాదం చోటు చేసుకుంది ఓ హైవేపై దాదాపు వందకు పైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి ఈ ఘటనలో పలు వురు గాయపడ్డారు.స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. చైనాలో ప్రస్తుతం అతి శీతల వాతావరణం నెలకొంది. దీంతో విప రీతంగా మంచు పడుతోంది. సుజౌ నగరం లోని ఎక్స్‌ప్రెస్‌వేపై కూడా విపరీతమైన మంచు పడింది. రోడ్డుపై వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో సుజౌ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో సుమారు 100కి పైగా కార్లు ఒకదానికొకటి బలంగా ఢీ కొన్నాయి. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో పలు వాహ నాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాల పాలయ్యారు. రంగంలోకి దిగిన అధికారులు క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రమాదం కారణంగా ఆ రోడ్డుపై కార్లన్నీ చెల్లాచెదురుగా పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

## ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి

## మల్లు రవి రాజీనామా



**హైదరాబాద్ :** ఢిల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్ని కల్లో పోటీ చేసేందుకు రాజీనామా చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఆయన జడ్జర్లలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వారం రోజుల క్రితమే సీఎం రేవంత్ రెడ్డికి రాజీనామా లేఖను పంపినట్లు వివరించారు.నాగర్‌కర్నూల్ లోక్‌సభ నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. గత జనవరి 28న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే.. ఎంపీగా పోటీ చేస్తానని మెదటి నుంచి తాను చెబుతున్న విషయం తెలిసిందే. మరికొద్ది రోజుల్లో ఎన్నికలు ఉన్నాయనగా ఇంతలో మల్లు రవి తన పదవికి రాజీనామా చేయడం ఆపార్టీలో హాట్ టాఫిక్‌గా మారింది.

## స్పెయిన్‌లో భారీ అగ్నిప్రమాదం..
## రెండు అపార్ట్‌మెంట్లు దగ్ధం.. వీడియో



**వాలెన్సియా:** స్పెయిన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వాలెన్సియా సిటీలో ఉన్న రెండు అపార్ట్‌మెంట్లలో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో నలుగురు మృతిచెందారు. 15 మంది అదృశ్యమయ్యారు. క్యాంపనార్ ప్రాంతంలో ఉన్న ఓ 14 అంతస్తుల భవంతిలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ బిల్డింగ్ నుంచి మరో బిల్డింగ్‌కు మంటలు వ్యాపించాయి. బాల్కనీల్లో చిక్కుకున్న అపార్ట్‌మెంట్ వాసుల్ని అగ్నిమాపక సిబ్బంది రక్షిస్తోంది. బిల్డింగ్‌లో ఉన్న వస్తువుల వల్ల వేగంగా మంటలు వ్యాపించాయి.మంటలు అంటుకున్న బిల్డింగ్‌లో 138 ఫ్లాట్లు ఉన్నాయి. దాంట్లో 450 మంది జీవిస్తున్నారు. ఆరుగురు అగ్నిమాపక సిబ్బందితో పాటు మొత్తం 15 మంది గాయపడ్డారు. అయితే వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఆచూకీలేని 15 మంది కోసం వెతుకుతున్నామని వాలెన్సియా మేయర్ మారియా జోస్ కటలా తెలిపారు.దాదాపు 20 మంది అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పే ప్రయత్నం చేశారు. బలమైన గాలులు వల్ల మంటలు రెట్టింపు అవుతున్నాయి. క్రేన్ల ఆధారంగా ఫైర్‌ఫైటర్లు స్థానికుల్ని రక్షిస్తున్నారు.

## రైతుల ఆందోళన నడుమ హరియాణ సీఎం కీలక ప్రకటన
## : పంట రుణాలపై వడ్డీ మాఫీ



**హైదరాబాద్** :డిమాండ్ల సాధనకై రైతులు పోరుబాట పట్టిన క్రమంలో హరియాణ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ పంట రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని వెల్లడి ంచారు. గత ఏడాది సెప్టెంబర్ 30 నాటికి పంట రుణాలపై వడ్డీ, పెనాల్టీలను మాఫీ చేస్తున్నామని శాసనసభలో సీఎం ప్రకటించారు.ఈ ఏడాది మే 31లోగా అసలు మొత్తాన్ని చెల్లించే రైతులకు ఇది వర్తిస్తుందని చెప్పారు. ఎంఎఫ్ఎంబీ (మేరీ ఫసల్ మేరీ బ్యోరా) వద్ద నమోదైన రైతులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. పంట రుణాలపై వడ్డీ మాఫీని విపక్ష నేత భూపీందర్ సింగ్ హుడా ప్రస్తావిస్తూ రైతులు గురించి మాట్లాడుతున్న మీరు హరియాణ సరిహద్దుల్లో ఆందోళన చేపట్టిన రైతులపై ఎందుకు నాసా చట్టాన్ని ప్రయోగిస్తున్నారని నిలదీశారు.దీనిపై సీఎం బదులిస్తూ తానూ రైతు బిడ్డనేనని, రైతుల బాధ తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. రైతుల కోసం పథకం ప్రకటిస్తే దాన్ని మీరు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు.

## సక్సెస్‌ఫుల్‌గా పనిచేస్తున్న ఆదిత్య-ఎల్1
## ఉపగ్రహంలోని 'పాపా' పేలోడ్



**హైదరాబాద్** :ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంలోని 'ప్లాస్మా ఎనలై జర్ ప్యాకేజీ ఫర్ ఆదిత్య (పాపా)' పేలోడ్ విజ యవంతంగా పనిచేస్తున్నదని ఇస్రో తెలిపింది. దీని అధునాతన సెన్సార్లు ఈ ఏడాది ఫిబ్రవరి 10, 11 తేదీల్లో సంభవించిన పరిణా మాలతోపాటు కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల ప్రభా వాన్ని గుర్తించినట్లు ఇస్రో ట్విట్టర్‌లో వెల్లడించింది.పాపాలో రెండు సెన్సార్లు ఏర్పాటుచేశారు. అందులో ఎలక్ట్రాన్‌లను కొలవడానికి 'సోలార్ విండ్ ఎలక్ట్రాన్ ఎనర్జీ ప్రోబ్ అయాన్‌లను కొలవడానికి 'సోలార్ విండ్ అయాన్ కంపోజిషన్ ఎనలైజర్ ఉన్నాయి. రెండు సెన్సార్లు సౌర పవన కణాలు ఏ దిశ నుంచి వస్తున్నాయో గుర్తించగలుగుతాయి.ఈ సెన్సార్లు డిసెంబర్ 12 నుంచి పనిలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఊహించిన విధంగా ప్రోటాన్లు, ఆల్ఫా కణాల కదలికను గుర్తించేలా ఒక స్పెక్ట్రాను రికార్డ్ చేసింది. జనవరి 6న ఆదిత్య-ఎల్1 హాలో ఆర్బిట్ ఇన్సర్షన్ సమయంలో తాత్కాలికంగా పేలోడ్ ఓరియంటేషన్ మారినప్పుడు స్పెక్ట్రాలో కొంత డిప్ కనిపించినట్లు వెల్లడించింది.శాటిలైట్స్ ద్వారా డిసెంబర్ 15న వచ్చిన డేటాను ఇస్రో విశ్లేషించింది.

ఆదిత్య ఎల్1లోని సెన్సార్లు1 పాయింట్ వద్ద సౌరగాలి మార్పులకు అనుగుణంగా కణాల స్థానాల్లో మార్పులు గమనించినట్లు చెప్పింది. ఫిబ్రవరి 10, 11న కూడా సౌరగాలిలో స్వల్ప వ్యత్యాసాలు ఏర్పడినట్లు గుర్తించింది.

## యాదాద్రి పాతగుట్టలో వైభవంగా
### కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**హైదరాబాద్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. స్వస్తివాచనంతో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు.. ఐదో రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ గరుడ వాహన అలంకార సేవల్లో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చాడు.కాగా, ఈ కార్యక్రమం ఫిబ్రవరి 25వ తేదీ వరకు కొనసాగనుంది. అలాగే బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 తేదీన ఎదుర్కోలు, 22వ తేదీన తిరుకల్యాణం, 23 తేదీన దివ్య విమాన రథోత్సవం జరగనున్నాయి. ఫిబ్రవరి 25 తేదీన అష్టోత్తర శత ముగియనున్నాయి.

### ఎముకలు విరిగి, తలకు తీవ్ర గాయమై..
### లాస్య నందిత పోస్టుమార్టం రిపోర్ట్‌లో కీలక విషయాలు



**హైదరాబాద్ :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. నందిత మృతదేహానికి గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అయితే ఆమె తలకు తీవ్ర గాయమైనట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంది. ఎడమ కాలు ఎముక, దవడ ఎముకతో పాటు ఛాతీ ఎముకలు పూర్తిగా విరిగిపోయాయి. ఆరు దంతాలు కూడా ఊడి పోయాయని వైద్యులు తెలిపారు. సీటు బెల్ట్ ధరించి ఉంటే గాయాలు అయ్యేవి పేర్కొన్నారు.

# కూటమి తరఫునే లోక్‌సభకు పోటీ చేస్తా

## : ఎంపీ రఘురామ రాజు



**అమరావతి :** నర్సాపురం పార్లమెంట్ సభ్యుడు రఘురామ కృష్ణరాజు వైసీపీకి రాజీనామా చేయనున్నారు. తన నిర్ణయాన్ని రెండు రోజుల్లో వెల్లడిస్తానని, వైసీపీకి రాజీనామా చేయడం పక్కా అని తెలిపారు. ఈ నెల 28న తాడేపల్లిగూడెం టీడీపీ సభలో పాల్గొంటానని పేర్కొన్నారు. కూటమి తరఫునే లోక్‌సభ పోటీ చేస్తానని అన్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేసేది త్వరలోనే చెబుతానని వెల్లడించారు.2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థిపై గెలుపొందారు. కొద్ది నెలలకే వైసీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విభేదాలు తలెత్తడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీకి దూరంగా ఉంటూ జగన్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలపై బహిరంగ ఆరోపణలు చేస్తూవస్తున్నారు. దీంతో తమ సభ్యుడు, ఎంపీ రఘురామ రాజు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వైసీపీ అధిష్టానం కేంద్రాన్ని కోరుతూ వచ్చింది.సభ్యత్వం పోతే తనను రాజకీయంగా, ఆర్థికంగా దెబ్బతీస్తారన్న భయంతో పరోక్షంగా కేంద్రానికి మద్దతు తెలిపిన రఘురామ రాజుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయింది. దాదాపు నాలుగున్నర సంవత్సరాలుగా వైసీపీకి దూరంగా ఉంటూ జగన్, ప్రభుత్వంపై విరుచుకు పడుతూ అనునిత్యం వార్తలో నిలుస్తున్నారు.మరో రెండు నెలల్లో తిరిగి పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగనుండడంతో వైసీపీకి రాజీనామా చేసి తన రాజకీయ భవిష్యత్‌ను సుస్థిరం చేసుకునేందుకు ఆయన పావులు కదుపుతున్నారు. దాదాపు నాలుగేళ్లుగా ఏపీలో టీడీపీకి, కేంద్రంలో బీజేపీకి దగ్గరగా ఉంటున్న రఘురామ రాజు టీడీపీలో చేరే అవకాశాలున్నాయి.

# తోడేళ్లు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాయి..

## అధ్యయనంలో సంచలన విషయాలు

**మహారాష్ట్ర :**తోడేళ్లు అనగానే మనకు గుర్తొచ్చేది ఊళ వేయడం. అవి అరిస్తే సుదూర ప్రాంతాలకు వినబడుతుంటాయి. ఒకదానితో మరొకటి కమ్యూనికేషన్ కోసమే తోడేళ్లు ఊళబెట్టినప్పటికీ.. ఆ శబ్దం వినగానే మనం వణికిపో తుంటాం. కానీ మన దేశంలో ఉండే ప్రత్యేక జాతికి చెందిన తోడేళ్లు తమ సహజ లక్షణాన్ని వదిలేస్తున్నాయి. ఊళ పెట్టడం మానేసి నిశ్శబ్ధంగా జీవనాన్ని గడిపేస్తున్నాయట. మహారాష్ట్రలో నిర్వహించిన ఓ సర్వేలో ఆం దోళనకరమైన విషయాలు వెల్లడయ్యాయి.ప్రస్తుతం తోడేళ్లు అంతరించేపోయే దశలో ఉన్నాయి. వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా 2022 లెక్కల ప్రకారం 3100 తోడేళ్లు మాత్రమే నివసించి ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో 772 తోడేళు జీవిస్తున్నాయి. ఆ తర్వాత స్థానం లో రాజస్థాన్‌లో 532, గుజరాత్‌లో 494, మహారాష్ట్రలో 396, ఛత్తీస్‌గఢ్‌లో 320 తోడేళ్లు మాత్రమే బతికి ఉన్నాయి. ఈ క్రమ ంలో వాటి జీవన క్రమంపై పుణెలోని భారతీ విద్యాపీఠ్ యూనివర్సిటీతో కలిసి డబ్ల్యూఐఐ ఒక అధ్యయనం చేసిం ది. మహారాష్ట్రలోని తోడేళ్లపై చేసిన అధ్యయనంలో పలు షాకింగ్ విషయాలు తెలిశాయి. మారుతున్న పరిస్థితుల కారణంగా తోడేళ్ల వైఖరిలో చాలా మార్పులు వచ్చాయని తె సింది. మాన వ నివాసిత



ప్రాంతాలు అడవుల సమీపంలో దాకా వెళ్లడంతో తోడేళ్లు తమ సహజ లక్షణమైన ఊళ వేయడాన్ని మానేశాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ సౌగత సాధుఖాన్ వెల్లడిం చారు.సాధారణంగా తోడేళ్లు గుంపులుగా సంచరిస్తుంటాయి. వేటలో పటిష్టమైన వ్యూహాన్ని అమలు చేస్తాయి. ముందుగా ఒక గుంపు డెకాయ్ ఆపరేషన్ చేస్తాయి. మిగతావి తర్వాత వెంటపడతాయి. ఎలా అంటే.. జింకలు లేదా గొర్రెల వంటి గుంపు కనిపించినప్పుడు ముందుగా ఒక గుంపు వెళ్లి వాటిని నదిల ఏదా పొదలు ఉన్న చోటకు తరుముతాయి. అక్కడ మాటు వేసి ఉన్న మరో గుంపు వాటిపై దాడికి దిగుతాయి. ముఖ్యంగా పరుగెత్తలేని జీవాలను గుర్తించి.. వాటిని లక్ష్యంగా చేసుకుని దాడికి దిగుతాయి. ముఖ్యంగా ఇవి రాత్రి పూట వేట ప్రారంభించి.. తెల్లారేలోపు ముగిస్తాయి. ఈ క్రమంలోనే అవి కమ్యూనికేషన్ కోసం ఊళ(అరుపు)ను ఉపయోగిస్తుంటాయి. తోడేళ్లు ఎక్కువగా గడ్డిభూముల్లోనే నివసిస్తుంటాయి. కానీ మానవ జనాభా పెరుగుదలతో అక్రమ నివాసిత ప్రాంతాలు అటవీ ప్రాంతంలోని గడ్డి భూముల సమీపంలోకి చేరుతున్నాయి. పైగా రాత్రి పూట దీపాల వెలుగులు, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ శబ్దాలు పెరిగిపోతున్నాయి.తోడేళ్ల వేటకు కూడా ఇది ఆటంకంగా మారింది. ఈ పరిణామం తోడేళ్ల ఉనికికే ప్రమాదంగా మారింది. జనావాసాలు పెరిగిపోవడంతో వేటగాళ్లకు సులువుగా చిక్కే ప్రమాదం ఉందనే భయంతో తమ జీవన విధానంలో మార్పులు చేసుకుంటున్నాయని ఇండిపెండెంట్ రీసెర్చర్ మహేశ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే తోడేళ్లు ఊళ వేయడం మానేశాయని డబ్ల్యూఐఐ నివేదికలోనూ వెల్లడయ్యింది. అదే మానవ నివాసిత ప్రాంతాలకు దూరంగా అటవీ ప్రాంతంలో ఉండే తోడేళ్లు సాధారణంగానే జీవిస్తున్నట్లు అధ్యయనంలో తెలిసింది.

# తప్పులు వెతకడం మాని ఆరు గ్యారంటీలు
# అమలు చేయండి

## : కొప్పుల ఈశ్వర్



**కాళేశ్వరం :** ఎంతసేపూ గత ప్రభుత్వం తప్పులు ఎక్కడ దొరుకుతాయా అంటూ భూతద్దం పెట్టి వెతకడం పక్కన బెట్టి.. ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 17 సీట్లు గెలిస్తేనే ఆరు గ్యారంటీలు అమల వుతాయని చెప్పడాన్ని తప్పుబట్టారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఒక మేడిగడ్డ బ్యారేజీ ఒక్కటే కాదని ఎక్కడో మూలన కొద్దిగా నెర్రెలు చూపితే ఆ ప్రాజెక్టుపై కోపంతో రైతు నోట్లో మట్టి కొట్టవద్దని సూచించారు. గురువారం ఆయన పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం దేవస్థానానికి వచ్చారు. ముందుగా ముక్తీశ్వర స్వామి సన్నిధిలో దర్శనం చేసుకున్నాక హరిత అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక వనరులతో ఏడాదికి రూ.400 కోట్లు వచ్చేవనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఇసుక పాలసీ తీసుకవచ్చి ఏడాదికి రూ.1800 కోట్లు ఆదాయానికి పెంచిందని గుర్తు చేశారు. నాడు తమ ప్రభుత్వంలో ఇసుక మాఫియా అంటూ మాట్లాడిన మీకు ఇప్పుడు మీ ప్రభుత్వ హయంలో అవే ఇసుక క్వారీలు నడుస్తున్నాయి కదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేదంటే ప్రజల పక్షాన ఉద్యమాలతో బుద్ధి చెప్తామన్నారు.

# మార్చి 13 తర్వాత షెడ్యూల్..

## లోక్‌సభ ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీ వినియోగం

## : ఈసీ వర్గాలు

**ఉత్తరప్రదేశ్:**దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి మొదలైంది. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరప డుతుండటంతో దేశంలోని ప్రధాన పార్టీలు సమయ త్తమవుతున్నాయి. పొత్తులు, సీట్ల సర్దుబాటు, మేని ఫెస్టో వంటి పనుల్లో బిజీగా ఉన్నాయి. కొన్ని పార్టీలైతే ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశాయి. ఇక తేదీల ప్రకటనే తరువాయి. అంతా



ఈసీ ప్రకటించే ఎన్నికల షెడ్యూల్ కోసమే ఎదురు చూస్తున్నారు.ఈ క్రమంలో ఈసీ వర్గాలు కీలక విషయాన్ని వెల్లడించాయి. మార్చి 13 తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉందని

శుక్రవారం తెలిపాయి. ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన ఈసీ బృం దం.. గత కొన్ని రోజులుగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వ హిస్తున్నారు. ఈసీ బృందం ప్రస్తుతం తమిళనాడులో పర్యటిస్తోంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్, జమ్ము కశ్మీర్‌లలో పర్యటన చేయనుంది.


# కొత్త కోడలికి ముకేశ్ అంబానీ అదిరిపోయే గిఫ్టులు..!

**న్యూఢిల్లీ :** దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముకేశ్ అంబానీ ఇంట్లో త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీ ఓ ఇంటివాడు కానున్నాడు. ఈ క్రమంలో ముకేశ్ అంబా నీ దంపతులు కాబోయే కోడలు 'రాధికా మర్చంట్'కు ఖరీదైన గిఫ్టులు అందించారు. వాటిలో కోట్ల రూపాయల ఖరీదుచేసే కారు, లక్షల విలువైన వెండి, వజ్రాభరణాలు ఉన్నాయి.
అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ వెడ్డింగ్ వేడుకలు మార్చి 1 నుంచి 3 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అత్తింటి వారు తమ కాబోయే కోడలికి ముందుగానే సుమారు రూ.4.5 కోట్ల విలువచేసే బెంట్లీ కారు, వెండితో చేసిన లక్ష్మీ గణపతి విగ్రహం, డైమండ్ నెక్లెస్‌లను గిఫ్ట్‌గా ఇచ్చినట్లు సమాచారం. కాగా, రాధికా మర్చంట్ గతంలో ఒక పార్టీలో తన అత్తగారు నీతా అంబానీకి చెందిన డైమండ్ చోకర్ ధరించి కనిపించింది.అది అత్యంత విలువైన ముత్యాలు, వజ్రాలు పొదిగిన డైమండ్ చోకర్. అంతకుముందు సోనమ్ కపూర్ వెడ్డింగ్ రిసెప్షన్‌కు నీతా అంబానీ అదే నెక్లెస్ ధరించారు. కాగా, అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ వెడ్డింగ్ వేడుకలకు అంతర్జాతీయ సెలబ్రిటీలు హాజరవుతారని సమాచారం. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్, మోర్గాన్ స్టాన్లీ సీఈవో టెడ్ పిక్, మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్, డిస్నీ సీఈవో బాబ్ ఇగర్, బ్లాక్‌రాక్ సీఈవో లారీ ఫింక్, అడ్నాక్ సీఈవో సుల్తాన్ అహ్మద్ అల్ జాబర్‌తో పాటు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ కూడా వేడుకలకు రానున్నట్లు తెలుస్తున్నది.



# 119 కోట్లకు పెరిగిన టెలికం సబ్‌స్క్రైబర్లు.. వెల్లడించిన ట్రాయ్..!

**న్యూఢిల్లీ :** గతేడాది డిసెంబర్‌లో కొత్త మొబైల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య స్వల్పంగా పెరిగి 119 కోట్లకు పెరిగింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ సంస్థల సబ్‌స్క్రైబర్లు పెరిగారని ట్రాయ్ గురువారం తెలిపింది. బ్రాడ్ బాండ్ సబ్‌స్క్రైబర్ల బేస్ స్వల్పంగా పెరిగి 90.4 కోట్లకు చేరుకున్నది. మొత్తం సబ్‌స్క్రైబర్ల బేస్‌లో సుమారు 76 శాతం అని ట్రాయ్ తెలిపింది. నవంబర్ నుంచి డిసెంబర్ నాటికి 1,185.73 మిలియన్ల నుంచి 1,190.33 మిలియన్లకు కొత్త టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెరిగింది. నెలవారీగా 0.39 శాతం గ్రోత్ నమోదైందని ట్రాయ్ తెలిపింది. రిలయన్స్ జియో 39.94 లక్షలు, భారతీ ఎయిర్‌టెల్ 18.5 లక్షల సబ్‌స్క్రైబర్లను పెంచుకున్నాయి. మరోవైపు వొడాఫోన్ ఐడియా 13.68 లక్షలు, కేంద్ర ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ 1.5 లక్షలు, ఎంటీఎన్ఎల్ 4,420 సబ్‌స్క్రైబర్లను కోల్పోయాయి.వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య డిసెంబర్‌లో 3.15 కోట్ల నుంచి 3.18 కోట్లకు పెరిగింది. వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్లలో రిలయన్స్ జియో కొత్తగా 2.46 లక్షలు, భారతీ ఎయిర్‌టెల్ 82,317, వొడాఫోన్ ఐడియా సబ్‌స్క్రైబర్లు 9,656, క్వాడ్రంట్ 6,926 మంది సబ్‌స్క్రైబర్లను పెంచుకున్నాయి. బీఎస్ఎన్ఎల్ 34,250, టాటా టెలీ సర్వీసెస్ 22,628, ఎంటీఎన్ఎల్ 11,325, ఏపీఎస్ఎఫ్ఎల్ 1,214, రిలయన్స్ కమ్యూనికేషన్స్ 627 మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయాయి. వైర్‌లెస్ కనెక్షన్లలో బ్రాడ్‌బాండ్ సెగ్మెంట్ స్వల్పంగా పెరిగి 85.79 కోట్ల నుంచి 86.52 కోట్లకు పెరిగింది. వైర్‌లెస్ బ్రాడ్ బాండ్ కనెక్షన్లు 1.46 శాతం పెరిగి 3.83 కోట్లకు పెరిగాయి. మొత్తం సబ్‌స్క్రైబర్లలో టాప్ 65 సర్వీస్ ప్రొవైడర్లకు 98.35 శాతం మార్కెట్ వాటా ఉంటుంది. రిలయన్స్ జియో 470.19 మిలియన్లు, భారతీ ఎయిర్‌టెల్ 264.76



మిలియన్లు, వొడాఫోన్ ఐడియా 127.29 మిలియన్ డాలర్లు, బీఎస్ఎన్ఎల్ 25.12 మిలియన్, అర్టియా కన్వర్జెన్స్ 2.23 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు కలిగి ఉన్నాయని ట్రాయ్ వెల్లడించింది.

# మార్చి ఏడో తేదీన భారత్ మార్కెట్లోకి షియోమీ 14.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

**న్యూఢిల్లీ :** చైనా టెక్ కంపెనీ షియోమీ ఇండియా తన ప్రీమియం ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్ షియోమీ 14 ఫోన్‌ను వచ్చే నెల ఏడో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌తో వస్తున్నది. గతేడాది అక్టోబర్‌లో చైనా మార్కెట్లో ఆవిష్కరించిన ఈ ఫోన్‌ను ఈ నెల 25న గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. షియోమీ 14తోపాటు షియోమీ 14 ప్రో, షియోమీ 14 అల్ట్రా సహా షియోమీ 14 సిరీస్ ఫోన్లలో తొలుత షియోమీ 14 ఫోన్ మాత్రమే భారత్ మార్కెట్లోకి ఆవిష్కరించనున్నది.
షియోమీ 14 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో 6.36 అంగుళాల 1.5 కే ఎల్టీపీఓ ఓలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 3000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తో వస్తున్నది. లైకా కో-ఇంజినీర్డ్ కెమెరా సెటప్ ఉంటది. లైకా సమ్మిలక్స్ ఆప్టికల్ లెన్స్, ఓఐఎస్ 50 మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50 మెగా పిక్సెల్ టెలిఫోటో లెన్స్, 50-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది.షియోమీ 14 ఫోన్ 90వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్, 50వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 4610 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. జేడ్ గ్రీన్, బ్లాక్, వైట్, స్నో మౌంటేన్ పింక్ రంగుల్లో లభిస్తుంది. దీని ధర రూ.50 వేల నుంచి రూ.60 వేల మధ్య ఉండొచ్చునని భావిస్తున్నారు.



# టాప్-3లో దేశీయ నిర్మాణ మార్కెట్!

**న్యూఢిల్లీ :** దేశీయ నిర్మాణ రంగం జోష్ మీదున్నదని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఈ క్రమంలోనే 2025నాటికి చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలో మూడో అతిపెద్ద నిర్మాణ రంగ మార్కెట్‌గా భారత్ అవతరించగలదన్న ఆశాభావాన్ని గురువారం వ్యక్తం చేశారు. దేశ జీడీపీలో నిర్మాణ రంగం వాటా 9 శాతంగా ఉన్నదన్న ఆయన.. దేశంలో ఉపాధినిస్తున్న రంగాల్లో రెండో స్థానంలో ఉందని, సుమారు 7.1 కోట్ల మంది నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. తద్వారా దేశ ఆర్థికాభివృద్ధిలో నిర్మాణ రంగం ప్రధాన పిల్లర్‌గా నిలుస్తున్నదన్నారు.ఐరాస అంచనా..ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2047నాటికి భారత జనాభా 164 కోట్లకు చేరనున్నది. వీరిలో నగరాలు, పట్టణాల్లోనే దాదాపు 51 శాతం మంది నివసిస్తారని అంచనా. అందువల్ల తమ ప్రభుత్వం సైతం పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. నిజానికి దేశీయ నిర్మాణ రంగం.. రియల్ ఎస్టేట్, పట్టణాభివృద్ధి అనే రెండు కీలక భాగాలుగా ఉంటుందన్నారు. రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో రెసిడెన్షియల్, ఆఫీస్, రిటైల్, హోటల్, లీజర్ పార్క్ ప్రాజెక్టుల వంటివి ఉంటాయన్నారు. అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం, రవాణా, పాఠశాలలు, ఆరోగ్య సంరక్షణ ఉంటాయని చెప్పారు. దీంతో ఆయా విభాగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.
ఎఫ్‌డీఐల్లో..విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను ఆకర్షించడంలోనూ దేశీయ నిర్మాణ రంగం ముందున్నట్టు మంత్రి పేర్కొన్నారు. 6వ స్థానంలో ఉన్నట్టు తెలిపారు. గడిచిన 23 ఏండ్లలో రూ.2.6 లక్షల కోట్లకుపైగా ఎఫ్‌డీఐని అందుకున్నది. టౌన్‌షిప్, మాల్స్, వ్యాపార కార్యకలాపాల నిర్వహణ కోసం పూర్తయిన ప్రాజెక్టుల్లోకి ఆటోమేటిక్ మార్గం గుండా 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతి ఉన్నట్టు వివరించారు. రవాణా, నీటి సరఫరా, మురుగునీరు-దాని నిర్వహణకు సంబంధించి ఇదే తరహాలో ఎఫ్‌డీఐకి అనుమతి ఉన్నట్టు గుర్తుచేశారు.లక్ష కోట్ల



డాలర్లకు..2030నాటికి దేశీయ రియల్ ఎస్టేట్ రంగం విలువ లక్ష కోట్ల డాలర్లకు చేరవచ్చని అంచనా. అయితే 2047 నాటికి ఇది 5.8 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని కూడా అంచనాలున్నట్టు మంత్రి అంటున్నారు. నిర్మాణ రంగం వేగంగా పురోగమిస్తుండటంతో సిమెంట్, స్టీల్ తయారీ కూడా బాగా జరుగుతున్నట్టు తెలిపారు. నిర్మాణ రంగానికి 250కిపైగా అనుబంధ రంగాలున్నాయని, వీటన్నిటిలో దేశంలోని 18 శాతం కార్మిక శక్తి పనిచేస్తున్నదని చెప్పారు.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్‌లు.. లాభాల్లో బజాజ్ ఫైనాన్స్



**హైదరాబాద్ :**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ కేవలం 15 పాయింట్లు నష్టపోయి 73,142 వద్ద స్థిరపడింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ నాలుగు పాయింట్లు తగ్గి 22,212 వద్ద ముగిసింది.బీఎస్ఈ 30 ఇండెక్స్‌లో బజాజ్ ఫిన్ సర్వ్, టైటాన్, ఎం అండ్ ఎం, నెస్లే ఇండియా, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టీ, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలు లాభాలు దక్కించుకున్నాయి.పవర్ గ్రిడ్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐటీసీ, ఎస్‌బీఐఎన్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్ సూచీలు నష్టాలు మూటగట్టుకున్నాయి.

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఎమ్మెల్యే లాస్య నందిత కారుకు ప్రమాదం.. సంగారెడ్డి ఏఎస్పీ వెల్లడి




**సంగారెడ్డి :** కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై లాస్య నందిత కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనపై సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె పీఏ ఆకాశ్(24) ఉన్నాడు. సదాశివపేటలోని దర్గాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే లాస్య నందిత తన ఇంటి నుంచి శుక్రవారం తెల్లవారుజామున బయల్దేరారు. తెల్లవా రుజామున 4:58 గంటల సమయంలో శామీర్‌పేట టోల్ ప్లాజా వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశించారు. సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ సమీపంలో ఉదయం 5:30 గంటల సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో లాస్య నందిత బతికే ఉన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. పీఏ ఆకాశ్ ఎడమకాలు విరిగిపోయింది. అతను శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదమే అని పోలీసులు తేల్చారు.ఎ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఎమ్మెల్యే లాస్య నందిత కారుకు ప్రమాదం.. సంగారెడ్డి ఏఎస్పీ వెల్లడి కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై లాస్య నందిత కారు ప్రమాదానికి గురైంది.

## కోరికలు తీర్చాలంటూ కాంగ్రెస్ లీడర్ వేధింపులు.. లేదంటే ప్రాణాలు తీస్తానని బెదిరింపులు



**రంగారెడ్డి :** ఓ కాంగ్రెస్ నాయకుడు తన కోరికలు తీర్చాలంటూ ఓ మహిళను వేధింపులకు గురి చేశాడు. ఆ కామాంధుడి వేధింపులు భరించలేని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే.. నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని హైదర్‌షా కోట్‌లో ఓ వివాహిత నివాసం ఉంటోంది. ఆమె ఇంటికి సమీపంలోనే సుదర్శన్ అనే కాంగ్రెస్ నాయకుడు నివాసం ఉంటున్నాడు. అయితే ఆ వివాహితపై కన్నేసిన కాంగ్రెస్ నాయకుడు.. తన కోరికలను తీర్చాలంటూ వేధింపులకు పాల్పడుతున్నాడు. వివాహిత ఇంటి వైపు సీసీ కెమెరా ఏర్పాటు చేశాడు. ఆ సీసీ టీవీ ద్వారా ఆమె కదలికలను గమనిస్తూ ఫాలో అవుతున్నాడు. కామ వాంఛ తీర్చకపోతే ప్రాణాలు తీస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. పరుష పదజాలంతో దూషించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, సైగలు చేస్తున్నాడు. కామాంధుడి వేధింపులు భరించలేని బాధితురాలు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రవీంద్రన్ తొలగింపు కోసం ఎన్సీఎల్టీ ముందుకు ఇన్వెస్టర్లు..!




**న్యూఢిల్లీ :** ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న ఎడ్ టెక్ స్టార్టప్ బైజూ'స్‌లోని నలుగురు ఇన్వెస్టర్ల గ్రూప్.. బెంగళూరులోని నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ)లో శుక్రవారం పిటిషన్ దాఖలు చేసింది. కంపెనీలో వేధింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని బైజూ'స్ యాజమాన్యానికి వ్యతిరేకంగా బెంగళూరు ఎన్సీఎల్టీ బెంచ్ ముందు ఈ పిటిషన్ దాఖలు చేసింది. శుక్రవారం (ఫిబ్రవరి 23)న కంపెనీ అసాధారణ వార్షిక బోర్డు జరుగుతున్న రోజే ఎన్సీఎల్టీని ఇన్వెస్టర్ల గ్రూప్ ఆశ్రయించడం ప్రాధాన్యం సంతరించుకున్నది.కంపెనీ ఫౌండర్, సీఈఓ బైజూ రవీంద్రన్ సహా కంపెనీ బోర్డు సభ్యులను తొలగించి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశాయి. కంపెనీ ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ అడిట్ చేపట్టాలని కోరాయి.
ఎన్సీఎల్టీలో బైజూస్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తమకు తెలియదని, కానీ, ఒకవేళ ఇన్వెస్టర్లు పిటిషన్ దాఖలు చేస్తే చట్టపరంగా స్పందిస్తామని బైజూ'స్ వెల్లడించింది. వదంతులపై స్పందించబోమని పేర్కొంది.

## చరిత్ర సృష్టించిన అమెరికా కంపెనీ..

### చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన రోబో



**న్యూయార్క్:** అమెరికాకు చెందిన ఓ ప్రైవేటు కంపెనీ చరిత్ర సృష్టించింది. చంద్రుడిపై స్పేస్‌క్రాఫ్ట్‌ను దించినతొలి ప్రైవేటు కంపెనీగా హ్యూస్టన్‌కు చెందిన ఇన్‌ట్యూటివ్ మెషీన్స్ రికార్డు నెలకొల్పింది. ఆ కంపెనీకి చెందిన ఒడిస్సీ రోబోను.. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దించారు. చంద్రుడిపై రోబో దిగినట్లు కొన్ని నిమిషాల తర్వాత సిగ్నల్ వచ్చింది. ఎటువంటి డౌట్ లేకుండా చెబుతున్నామని, తాము ప్రయోగించిన పరికరం చంద్రుడి ఉపరితలంపై దిగిందని, అది సిగ్నల్స్‌ను ట్రాన్స్‌మిట్ చేస్తున్నట్లు ఫ్లయిట్ డైరెక్టర్ టిమ్ క్రెయిన్ తెలిపారు.దాదాపు 50 ఏళ్ల తర్వాత అమెరికా వ్యోమనౌక.. చంద్రుడిపై దిగింది.

# రూట్ సెంచరీ.. రాంచీలో

## 'రూట్' మార్చిన ఇంగ్లండ్..

బజ్‌బాల్ ఆటతో దూకుడుకు మారుపేరుగా మారిన ఇంగ్లండ్ క్రికెట్ జట్టు.. రాంచీ టెస్టులో భాగంగా తొలి రోజు ఆ విధానానికి స్వస్తి చెప్పింది. రాంచీ పిచ్‌ను చూసి 'ఇదేదో తేడాగా ఉంది' అని ముందే అనుకున్న ఇంగ్లీష్ టీమ్.. తొలి రోజు ఫస్ట్ సెషన్‌లో వెంటవెంటనే ఐదు వికెట్లు కోల్పోవడంతో బజ్‌బాల్‌కు స్వస్తి పలికి అసలైన టెస్టు ఆడేందుకు యత్నించింది. ఓవర్‌కు నాలుగు రన్ రేట్‌కు తగ్గకుండా వీలైతే 5 కూడా దాటి ఆడే ఇంగ్లండ్.. రాంచీలో తొలి రోజు 3. 40ని దాటలేదు. ఈ సిరీస్‌లో తొలి మూడు టెస్టులలో అట్టర్ ప్లాఫ్ అయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఆ జట్టు మాజీ సారథి జో రూట్.. (226 బంతులలో 106 నాటౌట్, 9 ఫోర్లు) రాంచీలో సెంచరీతో రాణించాడు. అతడికి తోడుగా వికెట్ కీపర్ బెన్ ఫోక్స్ (126 బంతుల్లో 47, 4 ఫోర్లు, 1 సిక్స్), జాక్ క్రాలే (42), లోయరార్డర్‌లో ఒలీ రాబిన్సన్ (60 బంతుల్లో 31 నాటౌట్, 4 ఫోర్లు, 1 సిక్సర్) రాణించడంతో ఆ జట్టు తొలి రోజు 90 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 302 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అరంగేట్ర బౌలర్ ఆకాశ్ దీప్ (3/68) ఇంగ్లండ్ టాపార్డర్‌ను కుప్పకూల్చాడు.ఆకాశ్ అదుర్స్..రాంచీలో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్.. తొలి వికెట్‌కు బెన్ డకెట్ (11), జాక్ క్రాలేలు 47 పరుగులు జోడించింది. కానీ యువ బౌలర్ ఆకాశ్ దీప్.. మూడు ఓవర్ల వ్యవధిలోనే ఇంగ్లండ్ మూడు వికెట్లు తీశాడు. అతడు వేసిన పదో ఓవర్లో రెం



డో బంతికి బెన్ డకెట్‌ను ఔట్ చేసిన అతడు.. నాలుగో బంతికి ఓలీ పోప్‌ను డకౌట్ చేశాడు. 12వ ఓవర్లో ఐదో బంతికి జాక్ క్రాలే బౌల్డ్ అయ్యాడు. 35 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 38 పరుగులు చేసిన జానీ బెయిర్‌స్టోను అశ్విన్ వికెట్ల ముందు దొరక బుచ్చుకున్నాడు.రూట్ మార్చిన రూట్..బజ్‌బాల్ ఆటలో పడి తన అసలు ఆటను మరిచి పోతున్నాడన్న విమర్శలు ఎదుర్కొంటున్న రూట్ ఈ మ్యాచ్‌లో ఎట్టకేలకు తన పూర్వపు ఆటను ఆడా డు. టీమిండియా స్టార్ పేసర్ బుమ్రా లేకపో వడం కూడా అతడికి కలిసొచ్చింది. దూకుడు ఆటను వదిలేసి డిఫెన్స్‌కే అధిక ప్రాధా న్యమి చ్చిన రూట్.. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టా డు. బెయిర్ స్టో తో కలిసి 52 పరుగులు జోడిం చాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (3) విఫలమైనా వికెట్ కీపర్ బెన్ ఫోక్స్‌తో కలిసి ఐదో వికెట్‌కు 113 పరుగులు జోడించాడు. 112 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను ఈ ఇద్దరూ ఆదుకున్నారు. ఎట్టకేలకు ఈ జోడీని సిరాజ్ విడదీశాడు. బెన్ ఫోక్స్‌తో పాటు టామ్ హార్ట్లీ ( 13)ని కూడా అతడు పెవిలియన్‌కు పంపాడు. ఒక్కో పరుగు కూడదీసుకుంటూ వచ్చిన రూట్.. 219 బంతుల్లో సెంచరీ పూర్తిచేశాడు. టెస్టులలో అతడికి ఇది 31వ సెంచరీ కావడం గమనార్హం.ఏడు వికెట్లు పడగొట్టిన భారత బౌలర్లకు రూట్.. రాబిన్సన్‌లు తొలి రోజు మరో వికెట్ ఇవ్వలేదు. ఈ ఇద్దరూ ఇప్పటికే 8 వికెట్‌కు అజేయంగా 57 పరుగులను జోడించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్.. 7 వికెట్లు కోల్పోయి 302 పరుగులు చేయగా రాబిన్సన్, రూట్‌లు క్రీజులో ఉన్నారు.

# తండ్రి, సోదరుడి మరణాన్ని తట్టుకొని..

## పట్టువిడవక బౌలర్‌గా ఎదిగిన ఆకాశ్

రాంచీ టెస్టులో డెబ్యూ క్యాప్ అందుకున్న బెంగాల్ పేసర్ ఆకాశ్ దీప్ అంచనాలను అందు కున్నాడు. ఇంగ్లండ్ టాపార్డర్‌ను కకావి కలం చేసి తన అరంగేట్రాన్ని ఘనంగా చాటుకున్నాడు. బుల్లెట్ లాంటి బంతులతో తొలి మూడు వికెట్లు తీసి ఔరా అనిపించాడు. బుమ్రా స్థానాన్ని భర్తీ చేస్తూ సెలెక్టర్ల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. రాంచీలో అతడి స్పెల్ చూసినవాళ్లంతా మరో ఫాస్ట్ బౌ లర్ దొరికాడంటూ ఆకాశ్‌ను ఆకాశా కెత్తేస్తు న్నారు.అయితే.. భారత జట్టుకు ఆడాలనే కలల ప్రయాణంలో 27 ఏండ్ల ఆకాశ్ ఎన్నో కష్టాలు భరించాడు. అసలు అతడికి క్రికెట్ మీద ఇష్టం ఎలా పెరిగిందంటే..? ఆకాశ్ దీప్ సొంతూరు బిహార్‌లోని ససారాం. అతడి తండ్రి రాంజీ సింగ్ స్కూల్ టీచర్. దాంతో, ఆయన కొడుకును చదువుపై దృష్టి పెట్టాలని పదే పదే చెప్పేవాడు. కానీ, అకాశ్‌కు క్రికెటర్ అవ్వాలనే కోరిక ఉండేది. 2007లో టీ20 వరల్డ్ కప్‌ను టీవీలో చూశాక ఆ కోరిక మరీ ఎక్కువైంది.ఆకాశ్ 2010లో దుర్గాపూర్‌లోని తమ అంకుల్ ఇంటికి వెళ్లాడు. అక్కడ క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకొని స్థానిక అకాడమీలో



బ్యాటర్‌గా చేరాడు. అతడిని గమనించిన కోచ్‌లు బౌలర్‌గా రాణిస్తావని చెప్పారు. అలా.. బౌలింగ్ మీద ఫోకస్ పెట్టిన ఆకాశ్ జీవితం తండ్రి మరణంతో ఒక్కసారిగా తలకిందులైంది.గుండె పగిలిన క్షణాలుపక్షపాతంతో తండ్రి మరణించిన కొన్ని రోజు లకు ఆకాశ్ సోదరుడు కూడా చనిపోయాడు. ఈ రెండు విషాదాల కారణంగా ఆకాశ్ సొం తూరుకు వెళ్లిపోయాడు. అక్కడితో తన కల కలగానే మిగిలిపోతుందనే బాధ అతడిని వెంటాడింది. అయితే.. మూడేండ్ల తర్వాత అంకుల్ చొరవతో బెంగాల్‌లోని యునైటెడ్ క్లబ్‌లో చేరాడు. అక్కడ అతడు బెంగాల్ పేర్ రనదేవ్ బోస కంట్లో పడ్డాడు. రనదేవ్ శిక్షణలో రాటుదేలిన ఆకాశ్ బెంగాల్ అండర్-23 జట్టుకు ఎంపికయ్యాడు. అంతలోనే వెన్నెముక గాయం కావ దంతో అతడి సంతోషంలో ఆవిరైంది. ఆ కష్ట సమయంలో బెంగాల్ కోచ్ సౌరాశిష్ లహిరి అండగా నిలవడంతో ఆకాశ్ తొందరగా కోలుకుని మళ్లీ బౌలింగ్ ప్రాక్టీస్ మొదలెట్టాడు.రంజీల్లో అరంగేట్రంనిలకడగా రాణించిన ఆకాశ్ 2019లో బెంగాల్ రంజీ జట్టుకు సెలెక్ట్ అయ్యాడు. రంజీల్లో అద్భుత ప్రదర్శన చేసిన ఆకాశ్ దీప్‌ను 2021 ఐపీఎల్ వేలంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కొన్నది. అక్కడితో ఆకాశ్ జీవితం మారి పోయింది. ఆ వెంటనే అతడు 2022లో ఆసియా క్రీడల జట్టుకు ఎంపిక య్యాడు.తల్లి లద్దుమా దేవీ ఆశీర్వాదం తీసు కున్న ఆకా శ్ అనంతరం రంజీల్లో నిలకడైన ప్రదర్శనతో ఆకాశ్ జాతీయ సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. రాంచీ టెస్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చి.. తన టెస్టు కలను నిజం చేసుకున్నాడు. రాంచీ మైదా నంలో కోచ్ రాహుల్ ద్రవిడ్ చేతుల మీదుగా డెబ్యూ క్యాప్ అందుకున్న ఆకాశ్ అనంతరం తల్లి లద్దుమా దేవీ పాదాలకు నమస్కరించాడు.

# అయ్యర్, కిషన్‌లకు షాకివ్వనున్న బీసీసీఐ..

## చెప్పిన మాట వినకుంటే అంతే సంగతులు..!

టీమిండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) షాకివ్వనుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జాతీయ జట్టు నుంచి తప్పుకున్న ఈ ఇద్దరూ దేశవాళీలో ఆడాలని బీసీసీఐ పదే పదే ఆదేశించినా ఈ ఇద్దరూ పెడచెవిన పెట్టారు. దీంతో ఈ ఇద్దరి సెంట్రల్ కాంట్రాక్టులను తొలగించనున్నట్టు బోర్డు వర్గాల సమాచారం. ఈ మేరకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ.. ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్టులు పొందబోయే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి అందించిందని.. బీసీసీఐ త్వరలోనే దానిని వెల్లడించనున్నట్టు తెలుస్తోంది. ఇషాన్ గతేడాది డిసెంబర్‌లో భారత్ తరఫున ఆఖరి మ్యాచ్ ఆడగా శ్రేయస్ అయ్యర్.. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి రెండు టెస్టులు ఆడాడు. ఈ ఇద్దరూ జాతీయ జట్టు నుంచి తప్పుకున్నా దేశవాళీలో ఆడాలని బీసీసీఐ, టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ పదే పదే కోరినా పట్టిం చుకోలేదు. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్థాంతరంగా స్వదే



శానికి వచ్చిన ఇషాన్.. రెండు నెలల నుంచి బోర్డుతో పాటు సెలక్టర్లకు, తన స్టేట్ రంజీ టీమ్ మెంబర్స్‌తో అంటీముట్ట నట్టుగా ఉంటున్నాడు. స్వయంగా రాహుల్ ద్రావిడ్ కూడా ఇషాన్ జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీలో ఆడాలని కోరినా అతడు వినిపిం చుకోలేదు. ఇషాన్ వ్యవహారంతో బీసీసీఐ గుర్రు గా ఉంది. అతడి వివాదం నడుస్తున్నప్పుడే బీసీసీఐ కూడా జాతీయ జట్టులో నేరుగా రావ డం కుదరదని, కచ్చితంగా దేశవాళీలు ఆడా లని ప్రతి ప్లేయర్‌కు ఈమెయిల్ ద్వారా ఆదేశాలిచ్చింది. రంజీలలో భాగంగా జార?ండ్ జట్టు ఇటీవలే ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడినా ఇషాన్ అందులో పాల్గొనలేదు. బరోడాలో హార్దిక్ పాండ్యాతో కలిసి కిరణ్ మోరే అకాడమీలో ట్రైనింగ్ తీసుకుంటున్న వీడియోను గురువారం తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశాడు.మరోవైపు అయ్యర్.. దక్షిణాఫ్రికాతో పాటు ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులు విఫలమయ్యాడు. మిడిలార్డర్‌లో రహానే స్థానాన్ని భర్తీచేస్తాడనుకుంటే అయ్యర్ మాత్రం వరుసగా వైఫల్యాలతో విమర్శలపాలయ్యాడు.

అదీగాక వైజాగ్ టెస్టు తర్వాత అతడిని పక్కనబెట్టడంతో ముంబై తరఫున రం జీలు ఆడాలని ఆదేశించినా తనకు వెన్నునొప్పి ఉందని చెప్పి దేశవాళీలు తప్పించుకున్నాడు. అతడికి నిర్వహించిన వైద్య పరీక్షలలో మాత్రం అసలు శ్రేయస్‌కు వెన్ను నొప్పే లేదని బీసీసీఐకి మెయిల్ చేసింది. దీంతో అయ్యర్‌ది దొంగ గాయం అని తేలింది. రంజీ క్వార్టర్స్ మొదలైనా అయ్యర్ మాత్రం దానికి దూరమయ్యాడు. ఇప్పుడు ఈ ఇద్దరూ బీసీసీఐ కాంట్రాక్టులు కోల్పోనున్నట్టు సమాచారం.

# స్వదేశంలో సాకర్ పండుగ..

## యూ టర్న్ తీసుకున్న స్టార్ ఫుట్‌బాలర్

ప్రతిష్ఠాత్మక యూరో చాంపియన్‌షిప్ ముందు జర్మనీ మిడ్‌ఫీల్డర్ టోని క్రూస్ రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకున్నాడు. మూడేండ్ల క్రితం ఆటకు వీడ్కోలు పలికిన అతడు యూరో కప్ 2024లో దేశం తరఫున ఆడాలని ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పాడు. ఈ విషయాన్ని అతడు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించాడు. 'ఫెడరల్ కోచ్ అభ్యర్థన మేరకు మళ్లీ జట్టులోకి వస్తున్నా' అని క్రూస్ పోస్ట్ పెట్టాడు. దాంతో, జర్మనీలోని ఫుట్‌బాల్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యూరో కప్ 2021లో ఇంగ్లండ్ చేతిలో జర్మనీ 2-0తో ఓడిపోయింది. ఆ ఓటమిని భరించలేక క్రూస్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అక్కడితో అతడి కెరీర్ ముగిసిందని అనుకున్నారంతా. కానీ, అనూహ్యంగా యూరో చాంపియన్‌షిప్ ముందు క్రూస్ మళ్లీ తెరపైకి వచ్చాడు.ఈ ఏడాది మార్చిలో నేను జర్మనీ తరఫున బరిలోకి దిగుతున్నా. ఫెడరల్ కోచ్ ఆహ్వానం మేరకు మళ్లీ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తా. ఈసారి జర్మనీ కప్పు కొడుతుందనే నమ్మకం ఉంది అని క్రూస్ తెలిపాడు. అనుభవజ్ఞుడైన క్రూస్ యూరోపియన్ చాంపియన్‌షిప్‌లో జర్మనీకి



కీలకం కానున్నాడు. జూన్ 14వ తేదీన యూరో కప్ ఆరంభం కానుంది. నెల రోజుల పాటు జర్మనీలో జరిగే ఈ సాకర్ పండుగ అభిమానులను ఎంతగానో అలరించనుంది.

# ఇంగ్లండ్‌పై అశ్విన్ మరో ఘనత..

## తొలి ఆసియా క్రికెటర్‌గా రికార్డు

మరో ఘనత సాధించాడు. ఈ మధ్యే 500 వికెట్ల క్లబ్‌లో చేరిన ఈ ఆఫ్ స్పిన్నర్ ఇంగ్లండ్‌పై 100 వికెట్లు తీశాడు. దాంతో, ఈ ఫీట్ సాధించిన తొలి భారత బౌలర్‌గా అశ్విన్ చరిత్ర సృష్టించాడు.రాంచీలో జరుగుతున్న నాలుగో టెస్టులో అశ్విన్ దంచికొడుతున్న జానీ బెయిర్‌స్టో(38)ను ఎల్బీగా ఔట్ చేశాడు. కీలక సమయంలో అతడని వెనక్కి పంపి 100వ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. అంతేకాదు ఇంగ్లీష్ జట్టుపై వంద వికెట్లతో పాటు 1000 పరుగులు బాదిన తొలి ఆసియా క్రికెటర్‌గా అశ్విన్ మరో రికార్డు నెలకొల్పాడు.రాజ్‌కోట్ టెస్టు అశ్విన్ ఐదొందల వికెట్ తీశాడు. ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలే ఔట్ చేసిన అశ్విన్.. 500వ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన తొమ్మిదో బౌలర్‌గా యష్ రికార్డు సృష్టించాడు. అనిల్ కుంబ్లే తర్వాత ఈ ఘనతకు చేరువైన రెండో భారత బౌలర్‌గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. అంతేకాదు తక్కువ బంతుల్లోనే 500 వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్‌గా ఈ స్పిన్ మాంత్రికుడు గుర్తింపు సాధించాడు.ముగ్గురు మాత్రమే..అశ్విన్ కంటే ముందు ముగ్గురు మాత్రమే ఇంగ్లండ్‌పై వంద వికెట్లు, వెయ్యికి పైగా రన్స్ చేశారు. వెస్టిండీస్



క్రికెటర్ గ్యారీ సోబర్స్ 3,214 పరుగులు చేసి.. 102 వికెట్లు పడగొట్టాడు. మోంటీ నొబ్లే(ఆస్ట్రేలియా) 1,905 పరుగులు చేయడమే కాకుండా 115 వికెట్లు తీశాడు. ఆస్ట్రేలియాకే చెందిన గిఫ్ఫెన్ ఇంగ్లండ్‌పై 1,085 పరుగులు కొట్టి, 100 వికెట్లు నేల కూల్చాడు.

# విజృంభించిన హెడ్, జంపా..

## పొట్టి సిరీస్ ఆసీస్ కైవసం

న్యూజిలాండ్ పర్యటనలో వరల్డ్ చాంపియన్ ఆస్ట్రేలియా అదరగొడుతోంది. వరుసగా రెండో విజయంతో పొట్టి సిరీస్ కైవసం చేసుకుంది. తొలి టీ20లో కివీస్‌ను చిత్తు చేసిన మిచెల్ మార్ష్ సేన.. రెండో టీ20లోనూ గెలుపొందింది. తొలుత ట్రావిస్ హెడ్(45) రాణించడంతో కంగారూ జట్టు 174 రన్స్‌కు ఆలౌట్యింది. అనంతరం బౌలర్లు రాణించడంతో బ్లాక్‌క్యాప్స్‌ను 72 పరుగుల తేడాతో చిత్తు చేసింది. దాంతో, మరో మ్యాచ్ ఉండగానే 2-0తో పొట్టి సిరీస్ చేజిక్కించుకుంది.ఆక్లాండలోని ఈడెన్ పార్క్‌లో జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా బ్యాటర్లు విఫలమయ్యారు. కంగారూ టీమ్‌లో హెడ్(45), ప్యాట్ కమిన్స్(28), కెప్టెన్ మిచెల్ మార్ష్(26)లు మాత్రమే రాణించారు. కివీస్ బౌలర్లలో ఫెర్గూసన్ నాలుగు, మిల్నే, శాంట్నర్‌లు తలా రెండేసి వికెట్లు తీశారు.స్వల్ప లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ అదినుంచి తడబడింది. ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిఫ్స్ ఒక్కడే(42) ఒంటరి పోరాటం చేశాడు. చివర్లో ట్రెంట్ బౌల్ట్(16), జోష్ క్లార్క్‌సన్(10)లు కాసేపు పోరాడినా సరిపోలేదు.



ఆడం జంపా నాలుగు వికెట్లు తీయడంతో కివీస్ 17 ఓవర్లలోపే ఆలౌటయ్యింది. వరుసగా రెండో ఓటమితో సిరీస్ చేజార్చుకుంది. నామమాత్రమైన మూడో టీ20 ఫిబ్రవరి 25వ తేదీన జరుగనుంది.

# రాంచీ రాజెవరో.. నేటి నుంచి భారత్, ఇంగ్లండ్ నాలుగో టెస్టు

అయినా.. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టులో టీమ్‌ఇండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుందంటే అందుకు ప్రధాన కారణం.. యువ ఆటగాళ్లు అవకాశాలను అందిపు చ్చుకోవడమే. ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండు ద్విశతకాలతో అదరగొడితే.. సర్ఫరాజ్ అరంగేట్ర టెస్టులోనే రెండు ఇన్నింగ్స్‌ల్లో అర్ధశతకాలతో ఆకట్టుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా మంచి జోరు మీదుండగా.. గిల్ గాడినపడ్డాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 2-1తో ఆధిక్యంలో ఉన్న రోహిత్‌సేన.. రాంచీలోనే సిరీస్ పట్టేయాలని చూస్తుంటే.. సమం చేయాలని ఇంగ్లండ్ టీమ్ తహతహలాడుతున్నది. మరి ధోనీ సొంత ఇలాకాలో ఎవరి జెండా ఎగురుతుందో చూడాలి! ఇటీవలి కాలంలో ఎప్పుడూ లేనంత బలహీన పేస్ బౌలింగ్ విభాగంతో భారత జట్టు టెస్టు మ్యాచ్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు ప్రారంభం కానుండగా.. షమీకి గాయం, బుమ్రాకు విశ్రాంతి కారణంగా సిరాజ్ పేస్



దళాన్ని నడిపించనుండగా.. కొత్త కుర్రాడు ఆకాశ్ దీప్ అరంగేట్రం చేసే చాన్స్ ఉంది. మరోవైపు 'బజ్‌బాల్' ఆట తీరు ప్రారం భించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క టెస్టు సిరీస్ కోల్పోని ఇంగ్లండ్‌కు రాంచీలో అసలు సిస లు పరీక్ష ఎదురుకానుంది. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ దూకుడే మంత్రంగా చెలరేగిన ఇంగ్లిష్ జట్టు రాంచీ పిచ్‌ను చూసే తెగ తికమక పడుతున్నది. ఇక బరిలోకి దిగిన తర్వాత ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది చూడాలి. కోహ్లీ, రాహుల్, శ్రేయస్ వంటి వాళ్లు అందుబాటులో లేకు నా.. ఈ సిరీస్‌లో యువ ఆటగాళ్లు దుము రేపుతున్నారు. ముఖ్యంగా ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు డబుల్ సెంచరీలతో 545 పరుగులు చేసి ఫుల్ జోష్ మీదుండగా.. సర్ఫరాజ్ ఖాన్, శుభ్‌మన్ గిల్ టచ్‌లో ఉన్నారు.ఇక కెప్టెన్ రోహిత్ శర్మ జట్టుకు పెద్దన్నగా వ్యవహరిస్తుండగా.. అవసరమైతే బ్యాట్‌తోనూ సత్తాచాటేందుకు తాను సిద్ధమే అని జడేజా నిరూపిస్తున్నాడు. గత మూడు మ్యాచ్‌లకు భిన్నమైన పిచ్ రాంచీలో ఎదురుచూస్తుండగా.. టీమ్‌ఇండియా ముగ్గురు స్పిన్నర్లు ఇద్దరు పేసర్లతోనే బరిలోకి దిగనుంది. బుమ్రా స్థానాన్ని ఆకాశ్‌దీప్ భర్తీ చేసే అవకాశాలున్నాయి. మరోవైపు సిరీస్ సమం చేయాలని కృతనిశ్చయంతో ఉన్న ఇంగ్లండ్.. తుది జట్టులో రెండు మార్పులు చేసింది.

# హాఫ్ సెంచరీతో ఆదుకున్న రూట్..

## టీ సమయానికి ఇంగ్లండ్ స్కోర్..?

రాంచీ టెస్టులో కష్టాల్లో పడిన జట్టును జో రూట్(67 నాటౌట్) ఆదుకున్నాడు. క్రీజులో పాతుకుపోయిన అతడు హాఫ్ సెంచరీ కొట్టాడు. ఆరో వికెట్‌కు బెన్ ఫోక్స్(28 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత బౌలర్లకు పరీక్ష పెట్టిన వీళ్లిద్దరూ 221 బంతుల్లో 86 రన్స్ జోడించారు. దాంతో, ఇంగ్లండ్ టీ సమయానికి 5 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. రూట్, ఫోక్స్ పట్టుదలగా ఆడడంతో లంచ్ తర్వాత సెషన్‌లో ఇంగ్లండ్ ఒక్క వికెట్ కూడా కోల్పోలేదు.టాస్ గెలిచిన బెన్ స్టోక్స్ సేన తొలి రోజు మొదటి సెషన్‌లోనే తడబడింది.

అరంగేట్రం పేసర్ ఆకాశ్ దీప్ నిప్పులు చెరగడంతో తొలి సెషన్‌లోనే ఐదు వికెట్లు కోల్పో యింది. జాక్ క్రాలే(42), బెన్ డకెట్(11), ఓలీ పోప్(0)లు స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరారు.ఆ తర్వాత జానీ బెయిర్‌స్టో(38) బజ్ బాల్ తరహాలో చెలరేగాడు. ప్రమాదకరంగా



మారుతున్న అతడిని అశ్విన్ ఔట్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు.

# పెళ్లి వీడియో షేర్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్

టాలీవుడ్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ జాకీ భగ్నానీ వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. గోవా ఐటీసీ గ్రాండ్ రిసార్ట్‌లో జరిగిన ఈ వివాహానికి అతి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లికి సంబంధించిన ఫొటోలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.
తాజాగా తన వివాహ వేడుకకు సంబంధించిన బ్యూటిఫుల్ వీడియోని రకుల్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. ఆ వీడియోలో హల్దీ, సంగీత్, వివాహానికి సంబంధించిన బ్యూటిఫుల్ మూమెంట్స్‌ను క్యాప్చర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీడియో చూసిన నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కాగా, పంజాబీ ఆనంద్ కరాజ్, సింధీ సంప్రదాయాల ప్రకారం రకుల్ జాకీ భగ్నానీ పెళ్లి జరిగింది. ఈ వేడుకకు శిల్పాశెట్టి, ఆయుష్మాన్ ఖురానా, అర్జున్ కపూర్, డేవిడ్ ధావన్‌తో పాటు పలువురు సెలబ్రెటీలు హాజరయ్యారు.ఇక రకుల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలం చిత్రంలో కనిపించింది.





# మళ్లీ పోస్ట్‌పోన్ అయిన ఆర్జీవీ 'వ్యూహం', 'శపథం'

టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న 'వ్యూహం', 'శపథం' సినిమాలు మళ్లీ పోస్ట్ పోన్ అయినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా ఆర్జీవీ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.రాంగోపాల్ వర్మ నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రాలు 'వ్యూహం', 'శపథం'. ఈ సినిమాలకు మొదట సెన్సార్ అడ్డంకులు ఉన్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ హైకోర్టు సూచనల మేరకు రెండోసారి సెన్సార్ సర్టిఫికేటును జారీ చేయడంతో ఈ సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో మొదటి పార్ట్ 'వ్యూహం' సినిమాను ఈ నెల 23న రెండో పార్ట్ 'శపథం' ను మార్చి 01న విడుదల చేయనున్నట్లు ఆర్జీవీ ప్రకటించాడు. అయితే తాజాగా మరోసారి ఈ సినిమాలు పోస్ట్ పోన్ అయినట్లు తెలుస్తోంది.ఈ మేరకు రామ్ గోపాల్ వర్మ తన ఎక్స్ వేదికగా తెలుపుతూ.. 'వ్యూహం' సినిమా మార్చి 1న.. 'శపథం' మార్చి 8న విడుదల కానున్నాయి. అయితే ఈసారి పోస్ట్ పోన్ అవ్వడానికి కారణం లోకేష్ కాదు. కొన్ని టెక్నికల్ కారణాల వల్ల.. పోస్టపోన్ అయ్యింది అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.




# 'గేమ్ ఛేంజర్' నయా అప్‌డేట్..

## రామ్‌చరణ్‌తో భారీ యాక్షన్ ఎపిసోడ్ చేస్తున్న శంకర్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా కోలీవుడ్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి రామ్‌చరణ్, నవీన్‌చంద్రపై ఓ యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ షెడ్యూల్ మార్చి 2 వరకు జరగనుంది.
సాధారణ యువకుడు అసాధారణ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరిస్తూ చక్కటి సామాజిక సందేశంతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెబుతున్నారు. ఈ సినిమాలో తండ్రీకొడుకులుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు.
ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కైరా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. అరవింద్ స్వామి, ఎస్‌జే సూర్య, సురేష్ గోపి, ఈషా గుప్తా, అంజలి, శ్రీకాంత్, జయరామ్, సునీల్, హ్యారీ జోష్ మరియు నవీన్ చంద్ర ఈ సినిమాలో కీలక పాత్రలలో కనిపించనున్నారు.




## పిల్లబచ్చాలు ఈ సినిమాకు రావోద్దు..

### సెన్సార్ కంప్లీట్ చేసుకున్న 'తంత్ర'




'మల్లేశం', 'వకీల్‌సాబ్' చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది అనన్య నాగళ్ల. అయితే ఇన్ని రోజులు గ్లామరస్, కూల్ క్యారెక్టర్స్ చేసిన ఈమె ఇప్పుడు హారర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తంత్ర'.
హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తుండగా.. ఫస్ట్ కాపీ మూవీస్ ప్రొడక్షన్ పై నరేష్ బాబు, రవి చైతన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకంది.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. 'తంత్ర' సినిమా మార్చి 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. పిల్లబచ్చాలు ఈ సినిమాకు రావోద్దు.
ఎందుకంటే మాది ఏ సర్టిఫికెట్ సినిమా అంటూ చిత్ర బృందం రాసుకోచ్చింది. ఇక ఈ సినిమాతో టాలీవుడ్ స్టార్, దివంగత నటుడు శ్రీహరి తమ్ముడి కొడుకు ధనుష్ హీరోగా పరిచయమవుతున్నాడు. మరో కీలక పాత్రలో 'మర్యాదరామన్న' ఫేం స లోని ఈ సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తోంది.

# ఎవరూ ఊహించని ఓటీటీలోకి ఈగల్..

## స్ట్రీమింగ్ ఎప్పట్నుంచి?



మాస్ రాజా రవితేజ నటించిన లేటెస్ట్ మూవీ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాకు మిశ్రమ స్పందనలు వచ్చాయి. కానీ సినిమాలో రవితేజ యాక్షన్ సీన్స్, సినిమాటోగ్రఫీ హాలీవుడ్ స్థాయిలో ఉన్నాయంటూ ప్రశంసలు దక్కాయి. దీంతో ఈ ఈగల్ సినిమా బాక్సాఫీస్ దగ్గర రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇన్నిరోజులు థియేటర్‌లో రచ్చ లేపిన ఈ సినిమా.. ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం.. ఈగల్ ఓటీటీ రైట్స్‌ను తెలుగు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం ఈటీ వీ విన్ దక్కించుకుంది. ఈ విషయాన్ని కన్ఫార్మ్ చేస్తూ ఈగల్ చిత్ర యూనిట్‌తో పాటు ఈటీవీ విన్ కూడా పోస్టర్లను రిలీజ్ చేశాయి. అయితే ఎప్పట్నుంచి ఈ సిని మాను ఓటీటీలో అందుబాటులోకి తీసుకొస్తారనేది మాత్రం ప్రకటించలేదు. అయితే ఫిబ్రవరి 9వ తేదీన విడుదలైన
ఈ సిని మా నాలుగు వారాల తర్వాత అంటే మార్చి 9వ తేదీ నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో ఇంకా ముందుగా కూడా స్ట్రీమింగ్ అయ్యే అవకా శాలు కూడా లేకపోలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కాగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రవితేజ హీరోగా వచ్చిన ఈగల్ సినిమాలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో మెప్పించింది. నవదీప్, అవసరాల శ్రీనివాస్ ముఖ్య పాత్రల్లో కనిపించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఈగల్ సినిమాను తెరకెక్కించారు. సందర్భంగా ఈగల్ సిని

# దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్స్..

## ఉత్తమ చిత్రంగా ప్రభాస్ 'సలార్'




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సలార్ ఇప్పటికే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో అరుదైన ఘనతను అందుకుంది. ఎపాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సలార్ . ఇప్పటికే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.800 కోట్లకు పైగా వసూళ్లను రాబ ట్టింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మ రో అరుదైన ఘనతను అందుకుంది. ఇం డియన్ సినీ చరిత్రలో ప్రతిష్టాత్మకంగా భావించే 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (డీపీఐఎఫ్‌ఎఫ్)- 2024'లో ఉత్త మ చిత్రంగా ఎంపికైంది. ఈ విష యాన్ని దాదా సాహెబ్ ఫాల్కే నిర్వాహకుల కమిటీ ఎక్స్ వేదికగా అనౌన్స్ చేసిం ది."ఇలాంటి ఒక దృశ్య కావ్యం (ఇతిహాసం) తీసిన గొప్ప టీమ్ కి మా అభినందనలు. మీ ఊహల నుంచి తెర మీద వరకు ఈ ప్రయాణం మీ సమర్థతకు నిదర్శనం". అంటూ దాదా సాహెబ్ ఫాల్కే టీమ్ రాసుకోచ్చింది.మరోవైపు ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌కు సంబంధించి అవార్డుల కార్యక్రమం గత మంగళవారం ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఇక ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి. జవాన్‌లో షారుఖ్ నటనకు గాను ఉత్తమ నటుడిగా అవార్డు అందుకోగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకుంది. ఇక గతేడాది యానిమల్ సినిమాతో కలెక్షన్ల వర్షం కురిపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా నిలిచారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com